VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI MEMBER QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com


# ప్రజా ప్రశ్న
తెలుగు దినపత్రిక


MAHESH KUMAR KOVURY CELL 9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 315, పేజీలు - 08
బుధవారం, ఫిబ్రవరి 28, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# అమల్లోకి మరో రెండు గ్యారంటీలు

## - మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాల ప్రారంభం

- సచివాలయంలో గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- పేదల ఇళ్లలో వెలుగులు నింపాలని ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నట్లు వెల్లడి
- ఇచ్చిన గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి
- అర్హత ఉంటే దరఖాస్తుకు అవకాశం ఉంటుందన్న రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఫ్రీ కరెంటు పథకాలను అధికారికంగా ప్రారంభించారు. తెలంగాణ సచివాలయం ఇందుకు వేదిక అయింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్ల ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటన రద్దు అయిందని తెలిపారు. అందుకే చేవెళ్లలో ప్రారంభించాలనుకున్న మరో రెండు గ్యారంటీల కార్యక్రమాన్ని సచివాలయానికి మార్చామని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇక్కడే అభయహస్తం గ్యారంటీల ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. మహాలక్ష్మి, గృహజ్యోతి గ్యారంటీల్లో మరో రెండు పథకాలను ప్రారంభించారు. ఈ వేదికపై నుంచి ఐదుగురు లబ్ధిదారులకు రూ.500 కే సిలిండర్ ను రేవంత్ రెడ్డి అందించారు. తాము ఇచ్చిన గ్యారెంటీలను నమ్మి ప్రజలు తమకు ఓటు వేశారని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే రెండు గ్యారంటీలను అమలు చేసినట్లు రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. పేదలు కట్టెల పొయ్యితో ఇబ్బందులు పడుతుంటే.. ఆనాడు యూపీఏ ప్రభుత్వమే దీపం పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ఇప్పుడు ఉన్న బీజేపీ ప్రభుత్వం సిలిండర్ ధరను రూ.1200 కు తీసుకెళ్లిందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సిలిండర్ పై సబ్సిడీ ఇచ్చేందుకు ముందుకు రాలేదని తద్వారా వచ్చే పన్నుల ద్వారా లబ్ధి పొందాయని అన్నారు. తాజాగా తాము ఇచ్చిన హామీల్లో భాగంగా రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు చెప్పారు.ఎన్నికల్లో



6లో ▶

# రోదసీలోకి వెళ్లే వ్యోమగాములు వీళ్లే

- భారత్ మానవసహిత తొలి అంతరిక్ష ప్రయోగం
- గగన్‌యాన్ మిషన్ ద్వారా రోదసిలోకి నలుగురు
- వ్యోమగాముల పేర్లను ప్రకటించిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ :**భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రయోగం గగన్‌యాన్‌కు చకచకా ఏర్పాట్లు చేస్తోంది. భారత్ చేపట్టిన ఈ తొలి మానవసహిత అంతరిక్ష యాత్రకు ఎంపికైన వ్యోమగాముల పేర్లను ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం ప్రకటించారు. భారత వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ సుభాన్షు శుక్లా గగన్‌యాన్ ద్వారా రోదసీలోకి వెళ్లనున్నారు. భారత గడ్డ నుంచే పూర్తిస్థాయి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన వ్యోమనౌకలో వెళ్లనున్న మొదటి భారతీయ బృందంగా వీరు చరిత్ర సృష్టించనున్నారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో

6లో ▶

# ఎంపీ ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా

## - రాముడిపేరుతో ఎన్నికలకు వెళ్తానన్న బండి సంజయ్



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలంగాణలో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్, బీజేపీ పార్టీల నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ప్రధానంగా మంత్రి పొన్నం ప్రభాకర్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ మధ్య సవాళ్లు ప్రతిసవాళ్ల పర్వం జోరుగా సాగుతోంది. ఇప్పటికే ఆరు పేర్లతో ఎంపీ అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ విడుదల చేయగా అందులో కరీంనగర్ అభ్యర్థిగా మరోసారి బండి సంజయ్‌కు అవకాశం కల్పించింది అధిష్ఠానం. కాగా ఇప్పటికే ప్రచార పర్వాన్ని మొదలు పెట్టిన బండి సంజయ్ ప్రజాహిత యాత్రను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తనపై చేసిన వ్యాఖ్యలపై బండి

6లో ▶

# ఒక్కో ఓటర్‌ని ఐదు సార్లు కలవండి

## - బూత్ కమిటీలకు సీఎం జగన్ దిశానిర్దేశం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి క్యాడర్ కు సీఎం జగన్ కీలక సూచనలు చేశారు. మీ బూత్ కమిటీల పరిధిలో ఉన్న ఓటర్లను ఎన్నికల లోపు కనీసం ఐదారు సార్లు కలవండి. మనం చేసిన, చేసే మంచి పనులు చెప్పండి. బూత్ స్థాయిలో పార్టీని వీలైనంత తొందరగా యాక్టివేట్ చెయ్యాలి. సోషల్ మీడియాలో పార్టీ క్యాడర్ క్రియాశీలకంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. తమ తమ బూత్ కమిటీల పరిధిలో ఉన్న ఓటర్లను ఎన్నికల లోపు ఐదుసార్లు కలవాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వ పథకాలను, పనులను ప్రజలకు వివరించాలని దిశానిర్దేశం చేశారు. మేము సిద్ధం బూత్ సిద్ధం వర్క్ షాప్ లో సీఎం జగన్ వైసీపీ నేతలకు ఎన్నికల ప్రచారంపై రూట్ మ్యాప్ ఇచ్చారు. రానున్న 45 రోజులు అత్యంత కీలకం అని సీఎం జగన్ అన్నారు.

### అభ్యర్థుల ఎంపిక దాదాపుగా పూర్తి

మంగళగిరిలోని సీకె కన్వెన్షన్ హాల్‌లో పార్టీ క్యాడర్‌కు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు

6లో ▶



# చంద్రబాబుకు కొన్ని సూటి ప్రశ్నలు

## - జెండా సభలో జవాబు చెప్పాలన్న హరిరామ జోగయ్య



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల గడువు సమీపించిన నేపథ్యంలో జట్టు కట్టిన తెలుగుదేశం-జనసేన పార్టీలు సంయుక్తంగా ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నాయి. ఉమ్మడి బహిరంగ సభలకు శ్రీకారం చుట్టనున్నాయి. ఈ నెల 28వ తేదీన తెలుగుదేశం పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ఈ సభలో ప్రసంగించనున్నారు. ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించనున్నారు. ఈ సభకు జెండ2ా అని పేరు పెట్టాయి ఈ రెండు పార్టీలు కూడా. తెలుగు జన విజయ కేతనం జెండా పేరుతో బహిరంగ సభలను నిర్వహిస్తామని వెల్లడించాయి. ఈ సభ తలపెట్టిన నేపథ్యంలో- మాజీ మంత్రి, కాపు సంక్షేమ సేన అధ్యక్షుడు చేగొండి హరిరామ జోగయ్య మరోసారి తెర మీదికి వచ్చారు. కాపు సామాజిక వర్గానికి బహిరంగ లేఖ రాశారు. కొన్ని కీలక అంశాలపై తన గళాన్ని విప్పారు. చంద్రబాబును ఉద్దేశించి ప్రశ్నలను సంధించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

6లో ▶

# బిఆర్ఎస్ చలో మేడిగడ్డ

## - కాళేశ్వరం సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు చూపిస్తామన్న కేటీఆర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మార్చి 1 నుంచి 'చలో మేడిగడ్డ' కార్యక్రమానికి బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ మేరకు మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్ లో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. 150 నుంచి 200 మంది బీఆర్ఎస్ ప్రతినిధులతో ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా తొలి రోజు కాళేశ్వరం వెళ్తామన్నారు. తెలంగాణ

6లో ▶

# నువ్వు మొగోడివైతే ఒక్క సీటైనా గెలిచి చూపించు

## - కేటీఆర్‌కు రేవంత్ ఛాలెంజ్

- రేవంత్ అంటే అల్లా టప్పా అనుకోవద్దన్న సీఎం రేవంత్ రెడ్డి
- నేనే సీఎం, నేనే పీసీసీ చీఫ్, నువ్వు మొగోడివైతే పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటైనా గెలవాలంటూ సవాల్
- నిన్ను, నీ అయ్యను, నీ బావను బొందపెట్టి సీఎం కుర్చీలో కూర్చున్నానని వ్యాఖ్య
- ఈ కుర్చీ తనకు ఉందంటే అది కార్యకర్తల త్యాగం, పోరాట ఫలితమేనన్న సీఎం రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ చేసిన తప్పులను తమ పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో పెట్టారన్న ముఖ్యమంత్రి
- కృష్ణా నగర్‌లో ఏదైనా బ్రోకర్ దందా పెట్టుకుంటే వ్యాపారం బాగానే నడుస్తుందంటూ చురక



**చేవెళ్ల (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు తెలంగాణ సీఎం, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్లలో నిర్వహించిన 'జనజాతర' సభలో రేవంత్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు సవాల్

6లో ▶

# ఆ డ్రగ్స్ పార్టీలో డైరెక్టర్ క్రిష్ ఉన్నారా.?

## - విచారణ తర్వాతే తేలుతుందన్న పోలీసులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని మాదాపూర్ డీసీపీ వినీత్ తెలిపారు. మంగళవారం ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఆయన మీడియాకు వెల్లడించారు. ఆ హోటల్‌లో చాలా సార్లు పార్టీలు చేసుకున్నట్లు నిందితులు చెప్పారని తెలిపారు. నిందితుల్లో వివేకానంద, కేదార్, నిర్భయ్ కొకైన్ సేవించినట్లు పరీక్షల్లో తేలిందన్నారు. మిగిలిన వారికి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివేకానందకు అబ్బాస్ 10 సార్లు కొకైన్‌ను డెలివరీ చేశాడని డీసీపీ చెప్పారు. ఈ కేసులో నిందితులైన లిపి, శ్వేత, సందీప్ పరారీలో ఉన్నారని ఆయన తెలిపారు. చరణ్ బెంగళూరులో ఉన్నట్లు తెలిసిందన్నారు. అయితే, సినీ దర్శకుడు క్రిష్ ఆ పార్టీలో పాల్గొన్నట్లుగా పూర్తిగా

6లో ▶

# భానుడి భగభగలు.. వరుణుడి గిలిగింతలు

## - అధికారుల హెచ్చరికలు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఎండ కాలం కొంచెం ముందే మొదలైంది. ఎండలు దంచి కొడుతున్నాయి. ఉదయం, రాత్రి సమయాల్లో చల్లగాలులు వీస్తున్నా పగటి పూట మాత్రం భానుడు భగ భగా మండిపోతున్నాడు. మధ్యాహ్నం సమయంలో బయటికెళ్తే చెమటలు కక్కిస్తున్నాడు. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగిపోతున్నాయి. కాగా నేటి నుంచి ఎండల తీవ్రత మరింత పెరిగిపోనుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీంతో నేటి నుంచి ఎండలు మరింత దంచికొట్టే అవకాశం ఉందని అధికారులు చెప్తున్నారు. సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీల మేర ఉష్ణోగ్రలు పెరగనున్ననట్టు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ నగరంలోనూ ఎండలు దంచి

6లో ▶

# మీ లక్ష్యం ఆకాశమే అయితే మేం రాకెట్ తో సిద్ధం

## - బయో ఆసియా సదస్సులో ఫార్మా కంపెనీలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భాగ్యనగరం ఐటీ, సాఫ్ట్ వేర్ రంగాలతో పాటు లైఫ్ సైన్సెస్ కు రాజధాని అనడంలో ఎలాంటి సందేహం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హెచ్ఐసీసీ వేదికగా జరుగుతున్న 21వ బయో ఆసియా - 2024 సదస్సులో సీఎం, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. జీవ వైవిధ్యం, సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులపై చర్చించారు. అలాగే, ఔషధ రంగంలో ఆవిష్కరణలు, ఔషధ పరికరాల ప్రోత్సాహకాలపైనా చర్చలు జరిపారు. 'కొవిడ్ అనంతరం ప్రజలు ఆరోగ్యంపై దృష్టి సారించారు. ప్రపంచంలో కొవిడ్ కు 3 వ్యాక్సిన్లు వచ్చాయి. వాటిలో ఒక వ్యాక్సిన్ అందించిన ఘనత మన హైదరాబాద్ కు దక్కింది. భాగ్యనగరం ఎన్నో పరిశోధనలకు నిలయంగా ఉంది. 20 ఏళ్లుగా బయో ఆసియా సదస్సులు హైదరాబాద్ ను ఉన్నత స్థానంలో నిలిపాయి. జాతీయ, అంతర్జాతీయ స్టార్టప్ కంపెనీలకు ప్రోత్సాహం అందించడంతో పాటు ఎంఎస్ఎంఈలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది.' అని పేర్కొన్నారు.

### - మేం రాకెట్ తో సిద్ధం

ఫార్మా రంగంలో సవాళ్లను తాను అర్థం చేసుకోగలనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇటీవల కొందరు ఫార్మా రంగ ప్రతినిధులతో సమావేశమయ్యానని వారి సమస్యలు వివరించారని చెప్పారు. ఫార్మా రంగానికి ప్రభుత్వం తరఫున పూర్తి బాసటగా నిలుస్తామని 'ఆకాశమే మీ లక్ష్యమైతే మేం రాకెట్ తో సిద్ధం' అని ఫార్మా కంపెనీలకు సీఎం పిలుపునిచ్చారు.

### - అన్ని రకాలుగా ప్రోత్సహిస్తాం

21 ఏళ్ల క్రితం బయో ఆసియా సదస్సు ప్రయాణం మొదలైందని, జీవ వైద్య రంగంలో అద్భుత ఆవిష్కరణలకు ఇది మంచి వేదికని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా నూతన జీవ వైద్య విధానాన్ని అందుబాటులోకి తీసుకొస్తాం. కేవలం పరిశ్రమల స్థాపనే కాకుండా సాంకేతిక పరిజ్ఞానంతో ఉద్యోగాల కల్పన చేసే విధంగా పాలసీ రూపొందిస్తాం. విద్యార్థులకు చదువుతో పాటు ఆయా రంగాల్లో నైపుణ్యం సాధించేలా తగిన శిక్షణ ఇచ్చే విధానం తీసుకొస్తాం. రాష్ట్రాన్ని నైపుణ్య శిక్షణ కేంద్రంగా మార్చేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ సదస్సులో ఓ విదేశీ కంపెనీ, బయోలాజికల్ ఈ సంస్థ మధ్య ఒప్పందం కుదిరింది. 50 మిలియన్ డోసుల డెంగ్యూ వ్యాక్సిన్ కోసం ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఐటీ రంగ అభివృద్ధికి తోడ్పడుతున్నట్లుగానే ఫార్మా, ఎంఎస్ఎంఈల అభివృద్ధికి కృషి చేస్తాం. ఐటీలో మారుతున్న పరిణామాలకు అనుగుణంగా లైఫ్ సైన్సెస్ పాలసీ తీసుకొస్తాం. రాబోయే రోజుల్లో తెలంగాణ హ్యూమన్ రిసోర్స్ సెంటర్ గా మారనుంది.' అని పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణకు రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని కొత్త ప్రభుత్వంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకానికి ఇదే నిదర్శనమని మంత్రి తెలిపారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్పలో పూర్తయినా సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ రాజీవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణానికి కృషి చేసిన అధికారులకు స్థానిక ధన్యవాదాలు తెలియజేశారు.మిగిలిన సిసి రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టగలరని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆనంతరం కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శ్రీకళ, బస్తికమిటి అధ్యక్షడు గోపాల్ యాదవ్, చంద్రకళ, యోగి, మహేందర్, సుధాకర్, బసవయ్య, షఫీ, హరి, శ్రీను ,సురేష్, సత్తర్, వెంకట్ రెడ్డి, కుటుంబరావు, జమ్మయ్య, మహిళా నాయకురాళ్లు దీప, కుమారి, సుధారాణి, గౌసియా, ఫాతిమ, శశికళ, సుజాత,స్వరూప,కళ్యాణి, లక్ష్మి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ ఏటూరునాగారం పీఓ అంఖిత్ బదిలీ ఆర్డర్ రద్దుచ్చేయాలి

## - ఐలాపూర్ కొమరం భీమ్ యూత్ డిమాండ్



ఏటూరునాగారం(ప్రశ్నన్యూస్) మంగళ వారం. కొమరం భీమ్ యూత్ ప్రధాన కార్యదర్శి ఆలం నగేష్ మాట్లాడుతూ 2023 సంవత్సరములో ఐలాపూర్ సమ్మక్క సారలమ్మ నాగులమ్మా ల జాతరకు, ములుగు శాసనసభ్యులు సీతక్క.ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణాదిత్య. ఐటీడీఏ ఏటూరునాగారం పీఓ అంఖిత్. తుడుందెబ్బ నాయకులు అర్రేమ్ లచ్చు పటేల్ .పులిష బాలకృష్ణ.మేడారం సమ్మక్క పూజారి సిద్దబోయిన స్వామి. ప్రత్యేక సారవ తీసుకొని ఆదివాసుల పవిత్ర ఆరాధ్య దేవతలను కాపాడుకువాలని 31లక్షల రూపాయిలు మంజూరు చేసి జాతర ప్రాంగణం లో విద్యుత్ లైన్,500 పిట్స్ బోర్ పైంట్, స్నానగట్టాలు, గుడులకు గేట్స్ .సత్తర్. పేంటింగ్ .సున్నం. లైటింగ్ . ఐలాపూర్ నుండి కొండాయి. సర్వాయి. ఐలాపూర్ నుండి కాల్వపల్లి.ఐలాపూర్ నుండి రెడ్డిపల్లి ఎడ్ల బండ్ల దార్లను మరమ్మత్ చేయుటకు జాతర నిర్వహణ కు 6 దశబ్దలా కాలం నుండి ఇదే మొదటి సారి అధిక నిధులు ఇవ్వటం జరిగింది.మా గ్రామం తరుపునా ప్రత్యేక ధన్యవాదములు. 2024 మేడారం సమ్మక్క సారాలమ్మ, కుంభమేల మహా జాతర తర్వాత , ఐలాపూర్ గ్రామంలో పిలుస్తే పలికే ఆదివాసుల ఇలావేల్పుల అదిశక్తులు సమ్మక్క సారాలమ్మ, నాగులమ్మల తిరుగువారం సుంకు తీర్థం పండుగ తేదీ:28,29/02/2024 రోజులలో నిర్వహిస్తామనీ ఐటీడీఏ పీఓ అంఖిత్ కు వినతి పత్రం ఇవ్వగా సానుకూలంగా స్పందించి ఐలాపూర్ సమ్మక్క సారాలమ్మా, నాగులమ్మా తిరుగువారం సుంకుతిర్థం పండుగకు ప్రత్యేక నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు.ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ అంఖిత్ బదిలీ పత్రం రద్దు చేసి తిరిగి యధావిధిగా ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ అధికారిగా నియమించకుంటే ఐలాపూర్ గ్రామ పంచాయితీ నుండి భీమ్ దాదా స్ఫూర్తి తో కొముురం భీమ్ యూత్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా లో మహా ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తున్నాము అని మీడియాకు వెల్లడించారు.

# అభివృద్ధి చేసింది మేము.. ఆర్భాటం చేసేది మీరా.?

## - సిపిఐ నాయకులపై 13 వార్డు కౌన్సిలర్ వనచర్ల విమల ఆగ్రహం



కొత్తగూడెం ( ప్రశ్న న్యూస్) 13 వార్డు అభివృద్ధి కోసం గత సంవత్సరం కొత్తగూడెం మున్సిపాలిటీలో మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి సహకారంతో 1కోటి 80 లక్షల డిఎంఎఫ్ నిధులను మంజూరు చేపించి అభివృద్ధి పనులను తాను ప్రారంభించిన విషయం వార్డులో ఉన్న ప్రజలకే కాకుండా మున్సిపల్ అధికారులకు, ప్రజలకు కూడ తెలుసని స్థానిక కౌన్సిలర్ వనచర్ల విమల అన్నారు. మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సెప్టెంబర్ 6 2023 నాడు వార్డుకు వచ్చి ఆ పనులను అప్పటి ఎమ్మెల్యే వనమా శంకుస్థాపన చేయగా ఇసుక అందుబాటులో లేక, ఎన్నికల షెడ్యూల్ వల్ల అభివృద్ధి కార్యక్రమాలు ఆలస్యం అయ్యాయని, కాగా ఇప్పుడు ఆ పనులను మేం చేస్తాం అంటు ఓసారి టీడీపీ నుండి, మరోసారి సిపిఐ నుండి పోటీ చేసి ఓడిపోయిన వాళ్ల ప్రచారం చూస్తే నవ్వు వస్తుందన్నారు. నిజంగా వార్డు ప్రజల పట్ల ప్రేమ ఉంటే కొత్తగూడెం ప్రస్తుత ఎమ్మెల్యేకి చెప్పి నిధులు తేవాలే కానీ ఇలా గతంలో తాను మంజూరు చేయించిన నిధులతో పనులను మళ్ళీ ప్రస్తుత ఎమ్మెల్యే మళ్ళీ వచ్చి శంకుస్థాపన చేస్తారని ప్రచారం చేస్తే ప్రజలు హర్షించరన్నారు.

# అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలి

## : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ములుగు ( ప్రశ్న న్యూస్) ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకొని, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.మంగళవారం ఆర్థిక అక్షరాస్యత వారం 2024లో భాగంగా కలెక్టరేట్ వద్ద 2 కే రన్ ను కలెక్టర్ ప్రారంభించారు.కలెక్టరేట్ కార్యాలయం నుండి 2 కే రన్ బండారుపల్లి గిరిజన భవన్ వరకు అక్కడి నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి మార్చి 2 వ తారీకు వరకు ఆర్థిక అక్షరాస్యత వారాన్ని పాటిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ డీ ఏం రాజ్ కుమార్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ స్థానిక యువత బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంగంకు భారీగా బయల్దేరిన నారాయణ యువసేన

- నెల్లూరు టూ సంగం డ్రింకింగ్ వాటర్ ప్లాంట్
- 50 టెంపోలలో సుమారు వెయ్యి మంది యువసేన పయనం
- అడుగడుగునా జై టీడీపీ... జై నారాయణ హోరెత్తిన నినాదాలు
- మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు
- నారాయణ విద్యా సంస్థల ఏజీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం



**నెల్లూరు(ప్రశ్న న్యూస్)** మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నారాయణ విద్యా సంస్థల ఏజీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నారాయణ యువసేన సంగం బ్యారేజ్ వద్దకు బయల్దేరింది. టీడీపీ హయాంలో మాజీ మంత్రి నారాయణ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ప్రాజెక్టును దాదాపు 90 శాతం పూర్తి చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ప్రాజెక్టును గడిచినా ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇందుకు యువసేన నిరసనకు దిగింది. ఈ నేపథ్యంలో నెల్లూరు నగరం ఎన్టీఆర్ నగర్ ఎస్వీజీఎస్ కళాశాల మైదానం నుంచి 50 టెంపోలలో సుమారు వెయ్యి మంది యువత సంగంకు పయనమయ్యారు. ఈ సందర్భంగా అడుగడుగునా జై తెలుగుదేశం, జై నారాయణ అంటూ నినాదాలు హోరెత్తించారు.

# కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడిని సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని( ప్రశ్నన్యూస్ ) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ., మంథని కార్యాలయానికి మొట్టమొదటిసారిగా విచ్చేసిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ను సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సన్మానించినారు. అలాగే కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుడుదుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ల నాగరాజు, సోషల్ మీడియా జిల్లా చైర్మన్ ఆరెల్లి కిరణ్ గౌడ్ లను శాలువాతో సత్కరించినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ సహకార సంఘ%ా% ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను అడిగితెలుసుకున్నారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాలు, శాసన సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహా య సహకారాలతో మంథని సహకార సంఘాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమ0లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాసిపేట బాపు, నాయకులు పర్శవేన మోహన్, గుమ్నూరు వార్డు సభ్యులు పొనగంటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రావుస్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

## - ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి లోని రావుస్ ఇంటర్నేషనల్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు బీ హెచ్ ఈ ఎల్, డా.బి ఆర్ అంబేద్కర్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గుల్మోహన్ పార్క్, ఓల్డ్ ఎంఐజి రెండు బ్రాంచీల విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావుస్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ప్రభాకర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు తమ ఆటపాటలతో ఎంతగానో అలరించారు.ఈ సందర్భంగా రావుస్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ ప్రతీ ఏడాది పాఠశాలల్లో నిర్వహించే వార్షికోత్సవాలు బడి పట్ల విద్యార్థుల్లో నమ్మకం,విశ్వాసాన్ని నింపుతాయన్నారు.పాఠశాలల్లో చదువుతున్న ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రులతోడ్పాటు ఉంటే అద్భుతాలను సృష్టిస్తారన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ప్రతీ రోజు కొంత సమయం కేటాయించి, వారితో విద్యాపరమైన సామాజిక అంశాలపై చర్చించడం ద్వారా వారిలో భయం పోతోందన్నారు.చదవుతో ఆటపాటలు కూడా చాలా అవసరం అన్నారు.విద్యార్థుల కళా ప్రదర్శన అద్భుతంగా ఉందని,ఇది ఇక్కడితో ఆగిపోకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

### ముంచుకొస్తున్న ఎల్‌నినో ప్రభావం...

# కరువు తప్పదా...

పసిఫిక్ మహాసముద్రంలో ఎల్‌నినో ఏర్పడింది. ఈ విషయాన్ని ప్రపంచ వాతావరణ సంస్థ ప్రకటించగా దీని ప్రభావం వల్ల లాటిన్ అమెరికా దేశాలతో పాటు ఇతర దేశాల్లో ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి.వాతావరణంపై ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. రుతుపవనాల రాకకు ఇంకా మూడు నెలల సమయం వున్నప్పటికీ ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు. 2024లో మార్చి నుంచి మే నెలల మధ్య సూపర్ ఎల్ నినో ప్రపంచాన్ని దెబ్బతీసే సూచనలున్నాయి.అమెరికాకు చెందిన ఎన్‌ఓఏ(నేషనల్ ఓషెనిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్) సూపర్ ఎల్ నినో వచ్చే అవకాశం ఉందిన కొద్దిరోజుల కిందట అంచనా వేసింది. మార్చి నుంచి మే వరకూ వేసవి కాలం. ఈ కాలంలోనే ఎల్ నినో అత్యంత తీవ్రస్థాయికి చేరుకునే అవకాశం ఉంది.ఎన్‌ఓఏ చేసిన వాతావరణ సూచనల ప్రకారం, 2024 మార్చి నుంచి మే నెలల మధ్య సూపర్ ఎల్ నినో ప్రభావం కనిపించే అవకాశం ఉంది. తీవ్రమైన ఎల్ నినో కనిపించే అవకాశం 70 నుంచి 75 శాతం వరకూ ఉన్నట్లు అంచనా వేసింది.ఆ సమయంలో భూమధ్యరేఖ సమీపంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సగటు కంటే 1.5 డిగ్రీల సెల్సియస్ పెరిగే అవకాశం ఉంది.ప్రపంచవ్యాప్తంగా కేవలం 2 శాతం ఉష్ణోగ్రతలు పెరిగినా అది 30 శాతం కంటే ఎక్కువగా పెరిగినట్లే.1972?73, 1982?83, 1997?98 మరియు 2015?16లోనూ ఇలాంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు అనేక దేశాలు తీవ్రమైన ఉష్ణోగ్రతలు, కరవు, వరదల వంటి విపత్తులను ఎదుర్కొన్నాయి.ఎల్‌నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలో ఒక రకమైన కాలానుగుణ మార్పు. ఈ ఎల్‌నినో వల్ల శీతాకాలాలు కూడా వెచ్చగా ఉంటాయి. వర్షం లేకుండా వేసవి కాలం మరింత వేడిగా మారనుంది. ఇక అవి మాత్రమే కాదు, దాని వల్ల రుతుపవనాలు కూడా బలహీనంగానే ఉన్నాయి. గత 20 ఏళ్లలో సంభవించిన కరవులన్నీ ఎల్‌నినో సంవత్సరాల్లోనే సంభవించాయని ఎంకె గ్లోబల్ పరిశోధనా నివేదిక చెబుతోన్న క్రమంలో ఈ సంవత్సరం వ్యవసాయోత్పత్తులు తక్కువగా ఉండవచ్చని అంటున్నారు. ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని పరిశోధన నివేదికలు హెచ్చరిస్తున్నాయి. అమెరికా నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ గత ఏడాది జూన్ నుంచి డిసెంబర్ మధ్య ఎల్‌నినో ప్రభావం 55 నుండి 60 శాతం వరకు ఉంటుందని అంచనా వేసింది. ఎల్‌నినో, లానినా అనేవి వాతావరణ పరిస్థితులకు సంబంధించినవి అనే సంగతి చాలా మందికి తెలుసు. కానీ అవి నిర్దిష్టంగా ఎందుకు ఏర్పడుతాయనే విషయం చాలా మందికి తెలియదు. నిజానికి శాస్త్రవేత్తలకు కూడా పూర్తిగా వీటి గురించి క్లారిటీ లేదనడం అతిశయోక్తి కాదు. ఎల్‌నినో అంటే వర్షాభావ పరిస్థితి కాగా, లానినా అంటే విపరీతంగా వర్షాలు కురిసే పరిస్థితి అనే ఒక్క మాటలో చెప్పే వివరణ.ఎల్‌నినో అంటే పెరూ తీరంలో ప్రతి 3 నుంచి 5 సంవత్సరాలకోసారి పసిఫిక్ జలరాశి అనూహ్యంగా వేడెక్కే స్థితి. ఎల్‌నినో అనేది ఒక స్పానిష్ (లాటిన్) పదం. లాటిన్ భాషలో ఎల్‌నినో అంటే క్రీస్తు శిశువు జననం. దీని కారణంగా భారత, ఆగ్నేయ ఆసియా దేశాల్లో రుతుపవన వ్యవస్థ దెబ్బతిని వర్షపాత పరిమాణం తగ్గుతుంది. మూడేళ్ళుగా పసిఫిక్‌పై వరుసగా లానినో పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ లానినో గత ఏడాది సెప్టెంబర్‌తో పూర్తయిపోయింది. ఇప్పుడు ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో భారత్‌లోకి ప్రవేశించే నైరుతి రుతుపవనాలు సాధారణం కంటే తక్కువ వర్షపాతాన్ని ఇచ్చే అవకాశం ఉన్నట్టు నిపుణులు చెబుతున్నారు. ఈ ఎల్‌నినో 2027 వరకు కొనసాగుతుందని ఐరాస వాతావరణ విభాగం హెచ్చరించింది. దీని వల్ల భారత్ సహా చాలా దేశాల్లో కరవు పరిస్థితులు ఏర్పడవచ్చని, ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదవుతాయని హెచ్చరించింది.ఎల్‌నినో పరిస్థితి ఎన్నడూ ఒకేలా ఉండదు. ప్రతి ఎల్‌నినో విభిన్నమైందే. ఒక్కోటి ఒక్కోలా ప్రభావం చూపుతుంది. ఎల్‌నినోతో వరదలు, కరవులు సంభవించడమే కాదు వాతావరణం వేడెక్కడం మరో సమస్య. పసిఫిక్ ఉపరితలం అధికంగా వేడెక్కడం వల్ల వాతావరణంలోకి పెద్ద మొత్తంలో శక్తి విడుదలవుతుంది. ఫలితంగా తాత్కాలికంగా ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఎల్‌నినో సమయంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కావడానికి కారణమిదే.ప్రపంచంలోనే అతిపెద్దదైన పసిఫిక్ మహా సముద్రంలో బలంగా వీచే గాలులు, వాటి దిశ, ఉష్ణోగ్రత వంటి అంశాలు మొత్తం ప్రపంచ వాతావరణ పరిస్థితులను ప్రభావితం చేస్తాయవాతావరణంలో ఎల్ నినో ప్రభావం ఉన్నప్పుడే భారత్‌లో కరవు పరిస్థితులు ఏర్పడినట్లు గత అనుభవాలు చెబుతున్నాయి.అదే తరహాలో, ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం ఉండనున్న నేపథ్యంలో దేశంలో కరవు పరిస్థితులు తలెత్తే అవకాశం ఉంది.భారత్‌లో వర్షపాతానికి, ఎల్ నినోకు అవినాభావ సంబంధం ఉన్నట్లు మీడియా నివేదికలతో అర్థమవుతోంది. ఎందుకంటే, 1981 నుంచి ఇప్పటి వరకూ దేశంలో తలెత్తిన కరవు పరిస్థితులు 6 ఎల్ నినోల కాలంలోనే జరిగాయి. చివరగా 2002, 2009 కరవు పరిస్థితుల సమయంలోనూ ఎల్ నినోలు చురుగ్గా ఉన్నాయి.అయితే ఇందులో ఆసక్తికరమైన విషయం ఏంటంటే, భారత్‌లో కరవు పరిస్థితులు తలెత్తినప్పుడు ఎల్ నినో దాదాపుగా యాక్టివ్‌గా ఉంది. కానీ, ఎల్ నినో యాక్టివ్‌గా ఉన్న ప్రతి ఏటా భారత్‌లో కరవు పరిస్థితులు ఏర్పడలేదు.ఉదాహరణకు, 1997 - 98లో ఎల్ నినో ప్రభావం తీవ్రస్థాయిలో ఉన్నప్పటికీ దేశంలో కరవు పరిస్థితి లేదు.ఉత్తర, దక్షిణ అమెరికా ఖండాల మధ్య విస్తరించి ఉండే పసిఫిక్ మహా సముద్రంలో ఏర్పడే ప్రత్యేక సముద్ర పవనాలు ఈ ఎల్‌నినో, లానినాలకు కారణం అవుతాయని అంచనా. పసిఫిక్ మహాసముద్రంలో, సాధారణ పరిస్థితుల్లో, గాలులు భూమధ్యరేఖ ద్వారా పశ్చిమంగా వీస్తాయి. అలా జరగడం వలన దక్షిణ అమెరికా నుండి వెచ్చని నీరు ఆసియా వైపు వస్తుంది. సముద్రపు లోతుల నుండి పైకి వచ్చే చల్లటి నీరు వెచ్చని నీటితో ప్రవహించే ఖాళీ స్థలాన్ని నింపుతుంది. అలాంటి ప్రాసెస్‌ను అప్‌వెల్లింగ్ అంటారు.

# నేనొస్తున్నా.. అక్కడికి రండి

- ఆ వైద్యుల పనితీరు దారుణం
- కన్ను, పన్ను వైద్యులు తీరు మారదా.?
- అంతా పై 'వేటుకే'
- అవకాశాలు ఉన్నా ఆపరేషన్లు చేయరు
- చిన్నపిల్లల డాక్టర్లు బెస్ట్
- కష్టపడుతున్న సూపరింటెండెంట్
- పనిచేయని ఇతర వైద్యులు
- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమస్యలు తీర్చాలి
- జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో స్పందించాలి
- ఎమ్మెల్యే సాబ్ జర దేఖో



భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కువగా నిరుపేద ఆదివాసి, ఇతర ప్రజలు నివసిస్తుంటారు. పేద ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన పెద్దదిక్కుగా ఉన్న భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేరితే జబ్బు నయమవుతుందని ధీమాతో పెద్ద ఆసుపత్రికి వస్తే పేద ప్రజలు తెల్ల మొఖం వేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. కొంతమంది డాక్టర్లు పేద రోగులకు సేవ చేసే అదృష్టం కలిగిందని నిరంతరం తమ చేతనైనంత వరకు వైద్య సేవలు ఈ ఆసుపత్రిలో అందించడం జరుగుతుంది. ఎక్కువ శాతం వైద్యులు మాకు అవన్నీ అవసరం లేదు అన్న చందంగా ప్రవర్తిస్తూ పవిత్రమైన వృత్తికి కళంకం తెస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వైద్యులను దేవుడితో సమానంగా పోలుస్తూ వైద్యో నారాయణ హరి అనే పదాన్ని అనేకమంది ఉచ్చరించడం గతంలో చాలాసార్లు వినడం జరిగింది. అంటే దేవుడే వైద్యుడు తో సమానం అనే విధంగా చేతులెత్తి నమస్కరించే మంచి సాంప్రదాయం మన దేశంలో ఏర్పడింది. కానీ భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కొంతమంది డాక్టర్లను చూస్తే వీరు డాక్టర్లా లేక బ్రోకర్ల అనే అనుమానం కలగక మానదు. అంతలా దిగజారి పోయారు కొంతమంది ప్రభుత్వ వైద్యులు. పనిచేసే వైద్యుడు, పనిచేయని వైద్యులు తమకు వచ్చిన ఈ సదవకాశాన్ని అన్ని విధాలుగా ఉపయోగించుకుంటున్నారు. రోజుకు గంటసేపు ఆసుపత్రికి వచ్చి నెలకు లక్ష రూపాయల పైన జీతం తీసుకునే డాక్టర్లు తమ వృత్తి ధర్మాన్ని మరిచి పోయారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేసే వైద్యులందరూ ప్రైవేట్ క్లినిక్ లను ఏర్పాటు చేసుకొని ఎక్కువ సమయం అక్కడ కేటాయిస్తూ ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఓ పీ లో కూర్చునే డాక్టర్లందరూ తమ వద్దకు వచ్చే రోగులను నిర్మొహమాటంగా తాము నడిపించుకునే ప్రైవేట్ ఆస్పత్రులకు పంపిస్తూ భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఓ అడ్డాగా ఏర్పరచుకున్నారని అనేక మంది వాపోతున్నారు. తమ ప్రైవేటు ఆసుపత్రులు పది ఓపీలు, ఐదు సర్జరీలుగా విరాజిల్లే విధంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని వాడుకుంటున్నారు. గతంలో పలుమార్లు పత్రికా కథనాలలో భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి డాక్టర్లపై వార్తలు వచ్చిన ఇక్కడ పనిచేసే డాక్టర్ల తీరు ఇప్పటికే మారకపోవడం వారి నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా ఉంది. పేద ప్రజలు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రావాలంటేనే భయపడే విధంగా వీరి ప్రవర్తన ఉంటుంది. జబ్బుతో వచ్చిన వ్యక్తిని కనీసం ఏ ఒక్క డాక్టర్ కూడా చేయి పట్టుకొని చూసే పరిస్థితి లేదు. ఎంతసేపైనా నిలబెట్టి పలు రకాల ప్రశ్నలు వేసి నేను ఫలానా డాక్టర్ ను, ఫలానా దగ్గర నా ఆసుపత్రి ఉంది, అక్కడికి వెళ్ళండి, నేను వస్తాను. అక్కడ అన్ని రకాల సదుపాయాలు ఉంటాయి. ఈ ఆసుపత్రిలో సదుపాయాలు ఏమీ లేవు అని రోగులను తమ ప్రైవేటు ఆసుపత్రులకు పంపిస్తున్నారని తెలుస్తుంది. కొంతమంది వైద్యులు సమయపాలన పాటించకుండా తమ ఇష్టానుసారంగా డ్యూటీకి వచ్చి నెలకు లక్షలాది రూపాయలు జీతం తీసుకుంటూ ప్రజలను, ఆసుపత్రికి వచ్చే రోగులను మోసం చేస్తున్నారు. అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అన్న చందంగా తయారయింది భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పరిస్థితి. కొంతమంది వైద్యులు కష్టపడి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు నిర్వహిస్తుంటే, కొంతమంది వైద్యులు కష్టపడి ఇక్కడ నుంచి తమ ప్రైవేటు ఆసుపత్రులకు రోగులను తరలించి డబ్బులు దండుకుంటున్నారు. ఈ ఆసుపత్రిలో కొంతమంది డాక్టర్లు పేరుకే అన్ని రకాల సర్జన్లుగా ఉండి ఏ ఒక్క సర్జరీ చేయకుండా తమ ప్రైవేటు ఆసుపత్రులలో సర్జరీలు నిర్వహిస్తున్నారు. పేరుకే రెండు వందల పడకల ఆసుపత్రిగా ఉన్న నిరంతరం వందలాదిమంది రోగులు వస్తుంటే సుమారు 100 పడకలు ఖాళీగా ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో జరుగుతున్న అవకతవకలు, సమస్యలపై దృష్టి సారించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు. భద్రాచలం శాసనసభ్యునిగా ఉన్న డాక్టర్ తెల్లం వెంకట్రావు గతంలో ఈ ఆసుపత్రిలో వైద్యుడిగా తమ సేవలు అందించారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయి. పూర్తిస్థాయిలో వైద్యులు సిబ్బంది లేక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే ప్రభుత్వంతో మాట్లాడి పూర్తిస్థాయిలో వైద్యులను అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

### ప్రభుత్వ వైద్యుల పనితీరు మారాలి.

ప్రైవేటు ఆసుపత్రులలో లక్షల రూపాయల డబ్బులు చెల్లించలేక పేదలు ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తుంటే అటువంటి వారిని మరల తమ ప్రైవేటు ఆసుపత్రులకు పంపించడం సమంజసం కాదు. కొంతమంది డాక్టర్ల కష్టం, కొంతమంది డాక్టర్లకు ఇష్టారాజ్యంగా మారింది.

ప్రభుత్వం అధికారులు కూడా పూర్తిస్థాయిలో ఇక్కడ వైద్యులను వైద్య సిబ్బందిని నియమించాలి. అధికారులు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులపై దృష్టి సారించి అవకతవకలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

పూనెం ప్రదీప్ కుమార్
మానవ హక్కుల పరిరక్షణ సంస్థ
తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి

# రోజూ చేసే పనులే వెన్నునొప్పికి కారణాలు..

### - ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త!



మానవ శరీరంలో అత్యంత ముఖ్యమైన, సున్నితమైన భాగంగా వెన్నెముకును చెప్పొచ్చు. వెన్నెముకకు చిన్నపాటి గాయమైనా ప్రాణం విలవిల్లాడుతుంది. అలాగే రోజువారీ పనులపైనా ఈ ప్రభావం కనిపిస్తుంది. అయితే, వెన్నెముక సమస్యలను వెంటనే గుర్తించడం కష్టమే. ప్రాబ్లమ్ వచ్చిన తర్వాత తగ్గించడం అంత సులువు కాదు. అందుకే, మొదటి నుంచి జాగ్రత్తగా వ్యవహరిస్తే వెన్నెముక సమస్యలు రాకుండా కాపాడుకునే అవకాశం ఉంది. మనం ప్రతి రోజూ చేసే పనులే మన వెన్నెముకపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందనే విషయం చాలా మందికి తెలియదు. ఆ పనులే మెల్లిమెల్లిగా వెన్నును కుంగదీస్తాయి. బరువులు ఎత్తుడంతోపాటు వ్యాయామాలు చేయడమూ వెన్నుముకపై భారాన్ని పెంచుతాయి. ఈ నేపథ్యంలో రోజువారీ పనుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండటం తప్పనిసరి.

**ఎక్కువగా ఫోన్ వాడుతున్నారా?** : మొబైల్ ఫోన్ వినియోగం వెన్నెముకపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఎక్కువ సేపు తలను ఒకవైపే ఆన్చడం, మెడను పక్కకు వాల్చి ఫోన్ మాట్లాడటం, అతిగా గేమ్స్ ఆడటం వంటివి వెన్నుకు భారంగా మారతాయి. అందుకే ఫోన్ వాడకాన్ని తగ్గించండి. ముఖ్యంగా పిల్లలను ఫోన్‌కు దూరంగా ఉంచండి. మొబైల్‌తో ఎక్కువ సేపు గడిపితే భవిష్యత్తులో మెడ, వెన్నెముక సమస్యలు తలెత్తే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని గుర్తుంచుకోవాలి.

**హై హీల్స్ వేసుకుంటున్నారా?:** మహిళలు ఎక్కువగా హైహీల్స్ ధరించి నడవడానికి ఇష్టపడతారు. కానీ హైహీల్స్ వేసుకోవడం మంచిది కాదు. చాలా ప్రమాదకరం కూడా.. ఎక్కువ సేపు హైహీల్స్‌పై నడిచేవారికి వెన్ను అమరిక అదుపు తప్పుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల భవిష్యత్తులో వెన్ను సమస్యలు తలెత్తుతాయి. హైహీల్స్‌కు బదులు ఫ్లాట్ చెప్పులు ధరించడమే మంచిది. మామూలు ఎత్తు ఉండే చెప్పులు వేసుకున్నా పెద్దగా ఇబ్బందులు ఉండవు.



**అధిక బరువులు ఎత్తొచ్చా?:** రోజూవారీ కార్యక్రమాల్లో భాగంగా ఒక్కోసారి అధిక బరువులు ఎత్తాల్సి ఉంటుంది. ముఖ్యంగా సంచులు, సూట్‌కేసులు మోస్తున్నప్పుడు ఒక చేత్తో పక్కకి వాలిపోవడం సహజమే. దీని వల్ల వెన్నెముక సమస్యకు దారితీయొచ్చు. వ్యాయమాలు చేసేప్పుడు కూడా ఇష్టానుసారంగా బరువులు ఎత్తొద్దు. ట్రైనర్ సూచనల మేరకే బరువులు ఎత్తాలి. పిల్లల స్కూల్ బ్యాగ్గులు సైతం ఎక్కువ బరువు ఉండకుండా చూసుకోవాలి. పిల్లల శరీర బరువులో 20 శాతం కంటే ఎక్కువ బరువు మోయకూడదు.

**ఎలా నిద్రపోతున్నారు?:** నిద్రలో పడుకొనే భంగిక సక్రమంగా ఉంటే వెన్నెముకకు సౌకర్యంగా ఉంటుంది. లేకపోతే వెన్నెముక అదుపుతప్పుతుంది. పడుకొనే భంగిమ సక్రమంగా లేకపోతే వెన్నెముకపై అదనపు ఒత్తిడి పెరిగి మెడ నొప్పి వస్తుంది. తలగడ ఎత్తు కూడా దీనిపై ఆధారపడి ఉంటుంది. ఎత్తైన తలగడ కాకుండా తక్కువ ఎత్తుతో ఉండే దిండులను వాడటం మంచిది. వీలైతే మోకాళ్ల కింద ఒక తలగడ పెట్టుకుంటే శరీరానికి హాయిగా ఉంటుంది. ఇంటి పనులు చేసేటప్పుడూ చాలా జాగ్రత్తగా ఉండాలి. వెన్నుపై భారం పడకుండా పనులు చేయడాన్ని అలవర్చుకోవాలి.

**ఎక్కువగా కూర్చుంటున్నారా?**: కార్యాలయాల్లో ఎక్కువ సేపు కుర్చీలకు అతుక్కుని ఉండేవారికి కూడా వెన్నెముక సమస్య తప్పదు. తప్పుడు భంగిమలో కూర్చుంటే వెన్నుముక అదుపు తప్పుతుంది. తుంటిపై ఎక్కువ భారం పడుతుంది. ఈ సమస్య రాకూడదంటే.. ప్రతి అరగంటకు ఒకసారి తల, మెడను కిందికి, పైకి, కుడి-ఎడమలకు తిప్పుతూ ఉండాలి. ఎక్కువసేపు కూర్చునేవారికి వారికి.. మెడ, వెనుక కండరాలు, వెన్నెముకపై ఒత్తిడి పెరుగుతుంది. వెన్నుభాగం కుర్చీకి నిటారుగా ఉండాలి. పాదాలు నేలను తాకాలి. ప్రతి అరగంటకు ఒకసారి లేచి అటూ ఇటూ తిరుగుతూ ఉంటే చాలా మంచిది.

**పోషకాహారం తీసుకోండి:** ఆహారపు అలవాట్లు బాగుంటే ఆరోగ్యం కూడా బాగుంటుంది. అందుకే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. కాల్షియం, ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకుంటే చాలా మంచిది. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు, అవకాడో వంటివి వెన్నుకు చాలా మేలు చేస్తాయి. ఈ లక్షణాలతో బాధపడుతున్నారా?: నడిచేప్పుడు ఇబ్బందిగా ఉండటం, మూత్ర విసర్జన సమస్యలు, కాళ్లు, భుజాలు కదిపేందుకు ఇబ్బంది పడటం, తిమ్మిర్లు రావడం, స్పృహ కోల్పోవడం, తలనొప్పితోపాటు తీవ్రమైన మెడ నొప్పి లాంటితో బాధపడుతున్నారా? అయితే వెంటనే సంబంధింత డాక్టర్లను కలవాలి.

విశ్లేషణలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే వాటితో పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు: ఎడిటర్

# కబ్జాలకు అడ్డా బోయిన్ పల్లీ గడ్డ

- బాధ్యతారాహిత్యంలో రెవెన్యూ అధికారులు
- బోయిన్ పల్లి ప్రభుత్వ భూములను దోచుకుంటున్న నాయకులు..?
- ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో పూర్తిగా విఫలమైన ఎమ్మార్వో, ఆర్ఐ

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** బోయిన్ పల్లి డివిజన్ లో ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో తిరుమలగిరి రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారు. భూములు కబ్జా జరగకుండా చూసుకోవలసిన రెవెన్యూ ఇన్స్పెక్టర్, తహసిల్దార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంజయ్య నగర్ జయశంకర్ నగర్ లో భూ బకాసురులు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని స్థానిక ప్రజా ప్రతినిధుల అండదండలతో కబ్జాకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. 15 రోజుల క్రితం స్థలంలో గవర్నమెంట్ కు చెందిన భూమి అని స్థానిక ఎమ్మార్వో బోర్డు పెట్టడం జరిగింది. కానీ కొంతమంది ఇది మా భూమి అంటూ ఎమ్మార్వో పెట్టినటువంటి బోర్డును రాత్రికి రాత్రి తొలగించడం విడ్డూరం. ఇంత జరుగుతున్న దీనిపై స్పందించి బోర్డును ఆక్రమంగా తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని రెవిన్యూ శాఖ అధికారులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారో లేదో తెలియని పరిస్థితి. బోర్డు తొలగింపునకు అక్రమార్కులు ముందే రెవిన్యూ అధికారులతో అంతర్గత ఒప్పందాలు చేసుకొని రాత్రికి రాత్రి బోడు తొలగించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలాంటి కబ్జాకోరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కబ్జాదారులకు పూర్తిగా సహకరిస్తున్న రాజకీయ నాయకుల తోపాటు ఓ ప్రజా ప్రతినిధి హస్తము ఉందంటూ స్థానికుల ఆరోపణలు. అంజయ్య నగర్ లో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలంలో ఎమ్మార్వో వెంటనే బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.







### రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతోనే కబ్జా..?

బోయిన్పల్లి పరిధిలో ప్రభుత్వ భూములు కాపాడడంలో తిరుమలగిరి రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే చాలావరకు భూములు కబ్జా అవుతున్నాయి. కొన్ని భూములు కోర్టు కేసులో ఉన్నా కూడా కబ్జాదారులు రెవెన్యూ అధికారుల సహకారంతో ప్లాట్లుగా చేసే అమ్ముకుంటున్నా బాగోతం ఇక్కడ జరుగుతోంది.

ఇదే కాకుండా బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు వాటిని తొలగించిన వాళ్లపై చర్యలు తీసుకోకుండా మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది.

## పభుత్వ విద్యా వ్యవస్థ బాగుపడే దెన్నడు ?

- ఆధారాలు చూపినా చర్యలు లేవా ?
- ప్రశ్నించిన తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటి

**హైదరాబాద్ :** ప్రభుత్వ ఉపాద్యాయులై ఉండి ప్రైవేటు వ్యాపారాలు వెలగ పెడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్తను కొందరు భ్రష్టు పట్టిస్తున్నారని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటి పేర్కొంది.ఆధారాలతో పిర్యాదు చేసినా విచారణల పేరుతో తూతూ మంత్రంగా కాలయాపన చేస్తూ వ్యవహరిస్తున్న అధికారుల తీరు విద్యా వ్యవస్తను భ్రష్టు పట్టించడంలో 'తిలా పాపం తలా పిడికెడు" అన్నట్టుగా ఉందని విద్యా పరిరక్షణ కమిటి నేతలు తిరువరంగం ప్రభాకర్,సిహెచ్ మధుసూదన్ రెడ్డి,కటంగూరు సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ పర్యవేక్షణ లోపం, కఠినమైన నిర్ణయాలు తీసుకోవడంలో అధికారుల అలసత్వం వెరసి ప్రభుత్వ విద్యావ్యవస్థ నానాటికి దిగజారుతుందని వారు ఆందోళన వ్యక్తం చేసారు. ఏకంగా విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం స్వంత జనగామ జిల్లా లోని పాలకుర్తి మండలంలోని ఎంపీపీఎస్ 'కంబాలకుంట తండా' లో పని చేస్తున్న ఉపాద్యాయుడి వ్యవహారం ఆదినుండి వివాదాస్పదమే. అతని అప్పాయింట్ మెంట్ కూడా సందేహాస్పదమే. ఇనుగాల దేవేందర్ రెడ్డి అనే అతనుఅతడి తండ్రి పేరు వెంకట రెడ్డా? లేక సంజీవ రెడ్డా? ఏది నిజం? ఏది చట్టసమ్మతం? ఇతనికి ఏ తండ్రి పేరుతో ఉద్యోగం లభించిందని వారు ప్రశ్నించారు.ఒక ప్రభుత్వ ఉద్యోగి గాని, అతని సంబందికులు గాని 'కోడ్ ఆఫ్ కాండక్ట్ నియమనిబంధనల ప్రకారం ఎలాంటి ప్రైవేటు వ్యాపారాలు చేయరాదు. కాని అతడి కుటుంబీకులతో పాటు అతను అనునిత్య కృత్యాలు, యవ్వారాలు వెలగబెడుతున్నది ఓ రెండు రిజిస్టర్డ్ ప్రైవేటు ప్రైవేటు విద్యా వ్యవస్థలలో, అందులో ఒకటి "విభావిని విద్యా సమితి, మడికొండ (రి.నం. 540/1991, తేది: 19.02.1991)". ప్రభుత్వ ఉపాధ్యాయుడయివుండీ ఫాదర్ ఇనుగాల సంజీవ రెడ్డి పేరుతో, గత 25 సంవత్సరాలుగా వరంగల్ జిల్లా కోర్టులో రెండు కేసులు, హైద్రాబాద్ హై కోర్టులో రెండు కేసులలో కీలక వ్యక్తి గా ఉన్నట్లు వారు తెలిపారు.మరొకటి " ఎస్ఎల్ఎన్ ఎడ్యుకేషనల్ సొసైటీ, హనుమకొండ (రి.నం.89/2002, తేది: 06.01.2016)" యందు, తన ఫాదర్ ఇనుగాల వెంకట రెడ్డి పేరుతో ఎగ్జిక్యూటివ్ మెంబర్, అతడి భార్య ఇనుగాల అరుణ ప్రధాన కార్యదర్శి, అతడి పెద్ద కుమారుడు ఇనుగాల అమితేశ్ రెడ్డి ఉపాధ్యక్షుడు, చిన్న కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి మరో ఎగ్జిక్యూటివ్ మెంబర్, ఇద్దరు కొడుకులు విదేశంలో నివసిస్తూ "హెచ్ఓ ఎడ్యుకేషనల్ సొసైటీ, హనుమకొండ"లో కార్యనిర్వాహక కమిటీ సభ్యులన్నారు.ఆధార్, ఓటరు, డ్రైవింగ్ లిసిఒన్ లైసెన్స్ తదితర గుర్తింపు కార్డులు ఏ ఫాదర్ పేరుతో జారీ చేయబడినవి? ప్రభుత్వ పరంగా పొందే జీతభత్యాలు, ప్రభుత్వ రాయితీలు, ఏ బ్యాంకు అకౌంట్స్ ద్వారా, ఏ ఫాదర్ పేరున పొందుతున్నట్లు? ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పనిజేస్తూ, ప్రైవేటు విద్యా సంస్థలలో, కోర్టు కేసులలో ఇద్దరు ఫాదర్స్ పేరుతో చలామణి కావడం ఇతడికి మాత్రమే ఎలా చెల్లుతోందని వారు ప్రశ్నించారు.విద్యార్థులనమోదు శాతాన్ని పెంచి, విద్యా బుద్ధులు నేర్పించాల్సిన సదరు ఉపాధ్యాయుడు ఏళ్లతరబడి బదిలీలు లేక ఒకే పాఠశాల లో పాతుకు పోయి గొర్రెల, కోళ్ళ పెంపకాన్ని మాత్రం ఇష్టంగా నిర్వహిస్తాడనేది తండా వాసులు చెబుతారు. పాలకుర్తి మండలంలోని ఎంపీపీఎస్, 'కంబాలకుంట తండా పాఠశాల లో కేవలం 16 మంది విద్యార్థులు నమోదు, హాజరు మాత్రం 10 దాటదు. ఉ.గా.ఓ.గా. ఔనీ. 25 ఆబి. 12.08.2021 ననుసరించి అక్కడ ఒక్క ఉపాధ్యాయుడే అవసరం, కానీ ఇక్కడ ఇద్దరు ఉపాధ్యాయులు అధికారుల అండదండలతో వంతులవారిగా విధులు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు.డిఎస్సి 1996లో ఎస్జిటి గా నియామక తేది: 23.03.1998. ప్రస్థుత పాఠశాలలో తేది: 23.05.2011 నుండి పని జేస్తున్నట్లుగా అధికారిక రికార్డు. అక్కడ అతడి వృత్తి ధర్మాన్ని 'కోడ్ ఆఫ్ కాండక్ట్ నియమనిబంధనల ప్రకారం, చట్టబద్ధంగా ఏ మేరకు నిర్వర్తిస్తున్నట్లు? ఎందరు టీచర్లు? ఎందరు విద్యార్థులు? ప్రభుత్వ పరంగా ప్రత్యేక కమిటీ లేదా నిఘా వర్గాలతో స్థానికంగా సమగ్ర విచారణ జరిపిస్తేనే వాస్తవాలు వెలుగు చూస్తాయన్నారు.గౌరవ ప్రదమైన విద్యావ్యవస్థ ఉనికిని పరిరక్షించడం సర్వజన సమ్మతమౌతుంది. భవిష్యత్ బాలబాలికలకు మార్గదర్శకంగా నిర్వహించాల్సినవిద్యావ్యవస్థను ప్రక్షాళన చేయాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ పక్షాన తెలంగాణ ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేసారు.

## రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి

- కాంగ్రెస్ యువనేత తాటిపర్తి - రాంచంద్రారెడ్డి



**జగిత్యాల :** రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు మన అందరిపై ఉండి కాపాడాలని కాంగ్రెస్ యువ నాయకులు ,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తనయుడు తాటిపర్తి రామచంద్రారెడ్డి అన్నారు.మంగళవారం జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని తాళ్ల ధర్మారం గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగలో కాంగ్రెస్ నాయకులు తాటిపర్తి రామచంద్ర రెడ్డి ,తాటిపర్తి బాలకృష్ణ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గౌడ వృత్తిఅన్నింటి కన్నా ప్రమాదకరమైనదని చెబుతూ వారి ధైర్యాన్నీ అభినందించాలని పేర్కొన్నారు.కాంగ్రెసు నాయకులు రామచంద్రారెడ్డి ,బాలకృష్ణ రెడ్డిలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీర్పూర్ ఎంపీపీ మసర్థి రమేష్ , వైస్ ఎంపీపీ, సింగిల్ విండో చేర్మెన్, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**సిరిసిల్లా** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం పెట్రోల్ పంపు వద్ద ద్విచక్ర వాహనం టిప్పర్ వాహనం ను వెనక నుండి డీకొట్టింది.ఘటపలో గంగాధర మండలం పిట్టల పల్లి కి చెందిన గోదల కమలాకర్ అనే వ్యక్తి మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు, బందువులు, గ్రామస్తులు, న్యాయం చేయాలని డెడ్ బాడీతో రోడ్ పై ధర్నా చేసారు. మృతుడు గంగాధర లో సూపర్ మార్కెట్ నిర్వహిస్తున్నాడు.

## ఘనంగా చంద్రశేఖర్ ఆజాద్ 93వ వర్ధంతి

**బేతంచర్ల :** ఘనంగా స్వాతంత్ర సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ 93వ వర్ధంతిని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక పాణ్యం సిమెంట్ జూనియర్ కళాశాల ఎందు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర పోరాటయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ 93 వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఉదయ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యోద్యమంలో దేశ బానిసత్వ విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి అమరుడైన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ 93వ వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించవలసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్, పండిత్ రామ్ ప్రసాద్ బిస్మిల్, ఠాకూర్ రోషన్ సింగ్, ప్రేమ్ కిషన్ ఖన్నా మరియు అష్ఫాకుల్లా ఖాన్‌ల సహచరుడిగా బ్రిటీషువారి గుండెల్లో రైల్లు పరిగెత్తించిన ఆజాద్ మనదేశం గర్వించదగ్గ అసమాన వీరుడు అని కొనియాడారు.భగత్ సింగ్ మార్గ నిర్దేశకుడిగా పేరుగాంచిన ఆజాద్ పూర్తిపేరు చంద్రశేఖర సీతారామ్ తివారి. ఈయన పండిత్‌జీగా కూడా పిలువబడ్డారు. అని అన్నారు.మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఝాబువా జిల్లా, బావ్రా (భాబ్ గా) గ్రామంలో పండిట్ సీతారామ్ తివారి, జగరానీ దేవీలకు 1906 జూలై 23వ తేదీన చంద్రశేఖర్ ఆజాద్ జన్మించారు ప్రాథమిక విద్యను సొంత గ్రామంలోనే పూర్తి చేసిన ఈయన వారణాసిలో సంస్కృత పాఠశాలలో హయ్యర్ సెకండరీ విద్యను అభ్యసించారు.1919లో అమృత్‌సర్‌లో జరిగిన జలియన్ వాలాబాగ్ దుర్ఘటనతో తీవ్రంగా కలతచెందిన ఆజాద్.. ఆ తరువాత 1921లో మహాత్మాగాంధీ నడిపిన సహాయ నిరాకరణోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న నేరానికిగానూ ఈయన తన పదిహేనేళ్ల ప్రాయంలోనే అరెస్టయ్యారు.విచారణ సందర్భంగా కోర్టులో "నీ పేరేంటి?" అని మెజిస్ట్రేట్ అడిగిన ప్రశ్నకు ఆయన పెద్ద శబ్దంతో "ఆజాద్" అని అరచి చెప్పారు. దాంతో ఆయనకు మెజిస్ట్రేట్ 15 కొరడా దెబ్బలు శిక్షగా విధించాడు. అయితే ప్రతి కొరడా దెబ్బకు ఆయన భారత్ మాతాకీ జై (వందేమాతరం) అంటూ గొంతెత్తి నినదించారు. ఇక అప్పటినుంచి చంద్రశేఖర్ ఆజాద్‌గా ఆయన పేరు స్థిరపడిపోయింది. అని అన్నారు.సహాయ నిరాకరణోద్యమం ఆజాద్‌లో దాగి ఉన్న విప్లవవాదిని మేల్కొలిపింది. ఎలాగైనా సరే భారతదేశాన్ని బ్రిటీష్‌వారి కబంధ హస్తాల నుంచి విడిపించాల్సిందేనని ఆయన బలంగా నిశ్చయించుకున్నారు. అనుకున్నదే తడవుగా ఆయన హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్‌ను స్థాపించారు. భగత్ సింగ్, సుఖదేవ్, తదితరులకు మార్గనిర్దేశకుడిగా మారారు.1928వ సంవత్సరంలో పోలీసుల దాడిలో తీవ్రంగా గాయపడి కన్నుమూసిన 'పంజాబ్ కేసరీ లాలాలజపతిరాయ్ మృతికి ప్రతికారంగా రాజ్ గురు, భగత్ సింగ్, బ్రిటీష్ పోలీస్ అధికారి సాండర్స్ ను కాల్చి చంపగా, సాండర్స్ వెంట వచ్చిన హెడ్ కానిస్టబులు రాండ్ ను అజాద్ కాల్చి చంపాడు. ఉత్తర ప్రదేశ్, పంజాబ్ ప్రభుత్వాలు ఆజాద్ ను సజీవంగా పట్టుకునే ప్రయత్నం చేశాయి. అతనిని ప్రాణాలతో తీసుకువచ్చినా లేక చంపి తెచ్చినా 30 వేల రూపాయలు బహుమతిగా ప్రకటించారు. అ రోజు 1931, ఫిబ్రవరి 27, శుక్రవారం అలహాబాదులోనిల్ఫ్రెడ్ పార్క్‌కు చేరుకోగా, ఇన్ఫార్మర్లు ఇచ్చిన సమాచారం మేరకు బ్రిటీష్ పోలీసులు చుట్టుముట్టారు. ఆజాద్‌ను లొంగిపోవాలంటూ హెచ్చరికలు చేశారు. అయినా కూడా మొక్కవోని ధైర్యంతో పోలీసులకు లొంగకుండా, ఒక్కడే పోరాడుతూ ముగ్గురు పోలీసులను హతమార్చారు.

అలసిపోయేదాకా పోరాడిన ఆయన చివరి క్షణంలో తన వద్ద మిగిలిన ఒకే ఒక్క బుల్లెట్‌తో తనను తానే కాల్చుకుని అశువులు బాసారు. ఇలాంటి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ ఆశయ స్ఫూర్తితో విద్యార్థులు యువకులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ప్రదీప్ నంద విశ్వనాథ్ విజయ్ రహ్మతుల్లా కిరణ్ ఇద్రుస్ రంజిత్ కార్తీక్ కేశవ హరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసి అభినందనలు తెలిపిన వంగాల బాలరాజ్ గౌడ్

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ (వికారాబాద్ ఎమ్మెల్యే) నివాసంలో "ఆదర్శ కిరణం" మాసపత్రిక ప్రధాన సంపాదకులు వంగాల బాలరాజ్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ బడుగు బలహీనవర్గాల కోసం ఆదర్శవాణి, ఆదర్శ కిరణం పత్రికలుగత 14 సం॥రాలుగా సేవలందిస్తున్నాయని తెలుపుకొని క్యాలెండర్ 2024, మాసపత్రికలను అందజేశారు. స్పీకర్ ను కలిసిన వారిలో ఆర్యవైశ్య ప్రముఖులు నీలా శ్రీధర్, వికారాబాద్ ప్రాంత స్పీకర్గారి అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని చిన్నారి మృతి

**నెల్లూరు** నెల్లూరు జిల్లా సంగం మండలం వెంగారెడ్డిపాలెం వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి చెందింది. పాఠశాల నుండి ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతున్న నాలుగో తరగతి విద్యార్థిని గుండాల సంధ్య ను కారు ఢీకొట్టింది. తీవ్రగాయాలతో సంధ్యను బుచ్చిరెడ్డిపాలెం వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి చెందింది. విద్యార్థిని మృతి తో గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్‌కి పలువురు అధికారులు శుభాకాంక్షలు

**జగిత్యాల :** సెలక్షన్ గ్రేడ్ లెవెల్ 13 ఇన్ ద పే ఆఫ్ మ్యాట్రిక్స్ ఆఫ్ ఐపీఎస్ గా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కి పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ని పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

## కార్యకర్తల నిర్ణయమే నా అంతిమ నిర్ణయం

**బేతంచర్ల** బేతంచెర్ల లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మంగళవారం నాడు తెలుగుదేశం నాయకుడు ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోన్ నియోజకవర్గం లో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు నేను డోన్ నియోజకవర్గం టి.డి.పి ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి బేతంచర్ల మండలంలో టిడిపి బలోపేతానికి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి చాలా కృషి చేశానని చెప్పుకొచ్చారు. మొన్న ప్రకటించిన టిడిపి అభ్యర్థుల జాబితాలో డోన్ నుండి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారి పేరును ప్రకటించడం జరిగింది

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఏ కారణాల చేత నాకు టికెట్ కేటాయించలేకపోయారో అనే విషయాన్ని నాకు ఇప్పటికీ తెలియజేయలేదు అని ఆవేదన చెందారు తెలుగుదేశం పార్టీ నాయకుల కార్యకర్తల నిర్ణయం మేరకే నా అంతిమ నిర్ణయం ఉంటుందని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారుమార్చి 2న డోన్ లో జరిగే కార్యకర్తల భారీ బహిరంగ సభలో తమ నిర్ణయాన్ని తెలియజేయాలని కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి మాట్లాడారుఅనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారుఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వైసీపీ ప్రభుత్వంతో తనకు ప్రాణహాని ఉంది.. మీరైనా భద్రత కల్పించండి

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దస్తగిరి విజ్ఞప్తి

**అమరావతి** : మాజీ మంత్రి వైఎస్ వివేకానంద హత్యకేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి తెలంగాణ ప్రభుత్వానికి భద్రత కల్పించాలని కోరాడు. కేసులో అప్రూవర్‌గా మారినందుకుగాను వైసీపీ ప్రభుత్వం తనను బెదిరిస్తోందని, ఆ ప్రభుత్వంతో ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశాడు. తనకు భద్రత కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డికి మంగళవారం విజ్ఞప్తి చేశాడు.

తాను ఎవరినీ కిడ్నాప్ చేయలేదని, కావాలనే ప్రభుత్వం తనను కేసులో ఇరికిస్తుందని వాపోయాడు.2019 మార్చి 15 తెల్లవారుజామున పులివెందుల లోని నివాసంలో వైఎస్ వివేకానంద దారుణ హత్యకు గురయ్యాడు.

ఈ హత్యలో ప్రమేయం ఉందంటూ ప్రధాన కారకుల్లో నలుగురిలో ఒకరైన దస్తగిరిని అరెస్టు చేసి రిమాండ్‌లో ఉంచారు. దస్తగిరి అభ్యర్థన, కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు అతడికి భద్రత కల్పించారు. అయితే తనకు ఏపీ ప్రభుత్వంపై నమ్మకం లేదని, ఆ ప్రభుత్వంతో ప్రాణహాని ఉందని తనకు భద్రత కల్పించాలని తెలంగాణ సీఎం రేవంత్‌ను కోరాడు.

# అమల్లోకి మరో రెండు గ్యారంటీలు

ఇచ్చిన పథకం ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని.. నూటికి నూరు శాతం అన్ని హామీలను అమలు చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. తాము తెలంగాణ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. అలాగే, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వాళ్లకే ఈ పథకాలు వర్తిస్తాయని మరోసారి రేవంత్ రెడ్డి చెప్పారు. పేదల ఇళ్లలో వెలుగులు నింపాలనే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని అన్నారు. అలాగే మహాలక్ష్మి పథకం కింద సబ్సిడీతో రూ.500 సిలిండర్ అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఒకటైన మహాలక్ష్మిలో మరో హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం ఈ ఉదయమే జీవో జారీ చేసింది. గ్యాస్ కంపెనీలకు నెలవారీగా సబ్సిడీ చెల్లిస్తామని జీవోలో ప్రభుత్వం పేర్కొంది. లబ్ధిదారులకు సబ్సిడీ డబ్బును గ్యాస్ కంపెనీలు బదిలీ చేయనున్నాయి. మూడేళ్ల సరాసరి వినియోగం ఆధారంగా సిలిండర్లు ఇవ్వనున్నారు. రేషన్ కార్డు ఉన్న వారికే ఈ పథకాన్ని వర్తింపజేయనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే చెప్పిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.20 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా దాంట్లో వైట్ రేషన్ కార్డు దారులు ఉన్న కుటుంబాల సంఖ్య 89.99 లక్షలుగా ఉంది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న తెల్ల రేషన్ కార్డుదారులకు రూ.500కే సిలిండర్ ఇవ్వనున్నారు.

### ఉచిత విద్యుత్ అందించే పథకం గృహ జ్యోతి

తెలంగాణ రాష్ట్రంలో అర్హత ఉన్న అన్ని గృహాలకు ఉచిత విద్యుత్ అందించే ప్రభుత్వ పథకం గృహ జ్యోతి. ఈ పథకాన్ని 2023లో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కాంగ్రెస్ పార్టీ తాజాగా గృహ జ్యోతి పథకాన్ని అమలులోకి తెచ్చింది. గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్ల వరకు విద్యుత్‌ను వినియోగించే అన్ని ఇళ్లు ఉచిత విద్యుత్‌ను పొందేందుకు అర్హులు. ఇందులో గ్రిడ్‌కు అనుసంధానించబడిన గృహాలు, అలాగే లేనివి కూడా ఉన్నాయి. గృహజ్యోతి పథకం తెలంగాణలోని 83 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సంవత్సరానికి సుమారు రూ.3,400 కోట్లు ఖర్చవుతుందని భావిస్తున్నారు.

### రూ.500కే గ్యాస్ సిలిండర్ - తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ

రాష్ట్రంలో అర్హులైన వారికి రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం అమలుకు మరో కీలక అడుగు పడింది. మహాలక్ష్మి పథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్ హామీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకంపై ప్రభుత్వం జీవో జారీ చేసింది. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికే ఈ పథకాన్ని వర్తింపచేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.20 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా అందులో రేషన్ కార్డు ఉన్న కుటుంబాల సంఖ్య దాదాపు 90 లక్షలు ఉంటుంది. డిసెంబర్ నెలాఖరు నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించిన ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నారు. గ్యాస్ కంపెనీలకు నెలవారీ సబ్సిడీ చెల్లిస్తామని జీవోలో ప్రభుత్వం పేర్కొంది. లబ్ధిదారులకు సబ్సిడీ డబ్బులను గ్యాస్ కంపెనీలు బదిలీ చేయనున్నాయి. మూడేళ్ల సరాసరి వినియోగం ఆధారంగా సిలిండర్లు ఇస్తారు. ఈ పథకం అమలు నిబంధనలు తక్షణం అమల్లోకి వస్తాయని ప్రభుత్వం వెల్లడించింది.

# రోదసీలోకి వెళ్లే వ్యోమగాములు వీళ్లే

జరిగిన కార్యక్రమంలో గగన్‌యాన్ వ్యోమగాములను ప్రధాని పరిచయం చేస్తూ స్టాండింగ్ ఒవేషన్‌తో సత్కరించారు. 'గతేడాది చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన మొదటి దేశంగా భారత్ అవతరించింది నేడు, శివశక్తి పాయింట్ భారత్ విజయాన్ని మొత్తం ప్రపంచానికి పరిచయం చేస్తుంది ఈరోజు మనం మరో చారిత్రక ఘట్టంలో భాగమయ్యాం విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ నుంచి మరొక చరిత్రాత్మక ప్రయాణాన్ని వీక్షించనున్నాం.ఈ రోజు నలుగురు వ్యోమగాములు భారత్‌కు పరిచయమయ్యారు, ఇవి నాలుగు పేర్లు కాదు 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను రోదసీలోకి తీసుకెళ్లే శక్తులు 40 ఏళ్ల తర్వాత మరోసారి భారతీయుడు అంతరిక్షంలోకి వెళ్తున్నాడు అయితే ఈసారి కౌంట్‌డౌన్ మనదే. రాకెట్ మనదే' అంటూ ప్రధాని వారిపై ప్రశంసలు కురిపించారు. గతంలో అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారతీయ వ్యోమగామిగా రాకేశ్ శర్మ రికార్డు సృష్టించారు. అయితే, ఆయన రష్యా అంతరిక్ష ప్రయోగ కేంద్రం బైకనూరు నుంచి వెళ్లిన నౌకలో ప్రయాణించి ఈ ఘనత సాధించారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతున్న తరుణంలో గగన్‌యాన్ మన అంతరిక్ష రంగాన్ని సరికొత్త శిఖరాలకు చేర్చనుందని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రంగంలో భారత నారీ శక్తి కీలక పాత్ర పోషించిందని వెల్లడించారు. మహిళా శాస్త్రవేత్తలు లేకుండా చంద్రయాన్, గగన్‌యాన్ వంటి మిషన్‌లను ఊహించుకోలేమని తెలిపారు.గగన్‌యాన్ మిషన్ కోసం నలుగురు వ్యోమగాముల బృందం కొద్దికాలం రష్యాలో శిక్షణ తీసుకున్నారు. ఇస్రోతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు రష్యా అంతరిక్ష సంస్థ రోస్‌కాస్మోస్ శిక్షణ ఇచ్చింది. ప్రస్తుతం స్వదేశంలో ఇస్రో వారిని తీర్చిదిద్దుతోంది. వచ్చే ఏడాది ప్రథమార్ధంలో జరిగే మానవసహిత యాత్ర కోసం వారు నిరీక్షిస్తున్నారని గతంలో ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ అన్నారు. వారిని రోదసిలోకి పంపి, మూడు రోజుల తర్వాత భూమికి తీసుకురావడం ఈ యాత్రలో కీలకాంశమని తెలిపారు. ఈ మిషన్ సొంతం వారు ఎలాంటి అస్వస్థతకు గురికాకుండా చూసేందుకు శారీరక దృఢత్వం కోసం శిక్షణ ఇచ్చారు. అలాగే సాంకేతిక విభాగాల్లోనూ పట్టు సాధించారు.

# ఒక్కో ఓటర్‌ని ఐదు సార్లు కలవండి

ప్రభుత్వం ఏయే సంక్షేమ కార్యక్రమాలు చేసింది అనేది అనేకసార్లు క్షేత్రస్థాయిలో ప్రజలకు చెప్పడం జరిగింది. మరొకసారి క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని, పూర్తి స్థాయిలో ప్రజలను ఐదారుసార్లు కలిసి ప్రభుత్వం చేసిన పథకాలు, మంచి గురించి చెప్పాలని వైసీపీ నేతలకు దిశానిర్దేశం చేశారు జగన్. ఇప్పటివరకు నేను పని చేశాను, ఇక నుంచి పూర్తిగా మీరే పని చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. వైసీపీ అభ్యర్థుల ఎంపికకు సంబంధించి సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అభ్యర్థుల ఎంపిక దాదాపు పూర్తైంది, ఒకటి రెండు చోట్ల చిన్న చిన్న మార్పులు తప్ప మిగిలిన అభ్యర్థులు అంతా సిద్ధంగా ఉననట్లు జగన్ చెప్పారు.

### చిన్న చిన్న మార్పులు తప్ప సమన్వయకర్తలే అభ్యర్థులు

చిన్న చిన్న మార్పులు తప్ప ఇంఛార్జిలే అభ్యర్థులుగా ఉంటారని సీఎం జగన్ స్పష్టం చేశారు. వైసీపీ నేతలంతా ప్రజల్లోకి వెళ్లాలని సీఎం జగన్ ఆదేశించారు. అటు పార్లమెంట్, ఇటు అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రస్తుతం ఎవరైతే ఇంఛార్జిలుగా ఉన్నారో వారే అభ్యర్థులుగా ఉంటారని జగన్ చెప్పారు. ఒకటి లేదా రెండు చోట్ల మాత్రమే మార్పులు ఉంటాయి తప్ప మిగతా చోట్ల ఇంఛార్జులే అభ్యర్థులుగా కొనసాగుతారని జగన్ స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ఏ వ్యూహంతో ముందుకెళ్లాలి? ఎన్నికలను ఏ విధంగా ఎదుర్కోవాలి? అన్న దాని గురించి సుదీర్ఘంగా గంటన్నర పాటు సీఎం జగన్ మాట్లాడారు.

### ఐ ప్యాక్ స్పెషల్ ప్రజెంటేషన్

ఈ సమావేశంలో బూత్ కమిటీలను బలోపేతం చేయడంపై వైసీపీ శ్రేణులకు ఐప్యాక్ టీం ప్రజెంటేషన్ ఇచ్చారు. మార్చి 15లోపు బూత్ కమిటీలను పూర్తి స్థాయిలో యాక్టివేట్ చేయాలని రూట్ మ్యాప్ ఇచ్చారు. ఇప్పటి వరకు ఉన్న కమిటీలు సోషల్ మీడియాలో ఏ విధంగా యాక్టివ్ గా ఉండాలి, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ఏ విధంగా తీసుకెళ్లాలో, విపక్షాలు చేసే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఇదిలా ఉంటే 90 శాతం వరకు వైసీపీ బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తోంది. మిగిలిన వాటిని కూడా వారం రోజుల్లో చేయాలని చూస్తోంది.

# ఆ డ్రగ్స్ పార్టీలో డైరెక్టర్ క్రిష్ ఉన్నారా.?

నిర్ధరణ కాలేదని డీసీపీ వినిత్ తెలిపారు. విచారణకు హాజరవుతానని కిష్ తెలిపారని డీసీపీ వెల్లడించారు. రాడిసన్ డ్రగ్స్ కేసులో ఇప్పటి వరకు ఇద్దరు యువతులు సహా 9 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.

### డ్రగ్స్ పార్టీలో పాల్గొనలేదు: డైరెక్టర్ క్రిష్

తాను రాడిసన్ హెూటల్‌కు వెళ్లింది నిజమేనని అయితే, డ్రగ్స్ పార్టీలో పాల్గొనలేదని, ఆ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని సినీ దర్శకుడు క్రిష్ స్పష్టం చేశారు.

డ్రగ్స్ పార్టీ జరిగిన సమయంలో తన స్నేహితులు రాడిసన్ హెూటల్లో ఉన్నారని వారిని కలవడానికి మాత్రమే తాను అక్కడికి వెళ్లానని తెలిపారు. రాడిసన్ హెూటల్‌లో 45 నిమిషాలు మాత్రమే ఉన్నానని పార్టీకి తనకి ఎటువంటి సంబంధం లేదని క్రిష్ స్పష్టం చేశారు. క్రిష్ పరారీలో ఉన్నారని ప్రచారం జరుగుతున్న క్రమంలో ఆయన ఈ మేరకు స్పందించారు.

# నువ్వు మొగోడివైతే ఒక్క సీటైనా గెలిచి చూపించు

విసిరారు. రేవంత్ పేరు చెబితే 3 సీట్లు కూడా వచ్చేవి కావని కేటీఆర్ చెప్పారన్నారు. ఇప్పుడు చేవెళ్ల సభ నుంచి కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నట్లు తెలిపారు. దమ్ముంటే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటయినా గెలిపించి చూపించాలంటూ కేటీఆర్‌కు రేవంత్ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి అంటే అల్లాటప్పా అనుకోవద్దని హెచ్చరించారు. తాను తండ్రి పేరు చెప్పి పదవిలో కూర్చున్న వ్యక్తిని కాదని కేటీఆర్‌కు చురకలంటించారు. కార్యకర్త స్థాయి నుంచి సీఎం స్థాయికి ఎదిగానని రేవంత్ చెప్పుకొచ్చారు. చంచల్‌గూడ జైలులో పెట్టినా లొంగిపోకుండా పోరాడినట్లు చెప్పారు. నల్లమల అడవుల నుంచి దుర్మార్గులు, అవినీతిపరులను తొక్కుకుంటూ వచ్చానని రేవంత్ వ్యాఖ్యానించారు. కార్యకర్తల అండ ఉన్నంత కాలం తన కుర్చీని ఎవరూ తాకలేరన్నారు రేవంత్. ప్రజలు బొంద పెట్టినా కేటీఆర్‌కు బుద్ధి రాలేదన్నారు. ఎవరైనా కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందంటే వాళ్లను ఊళ్లలోని చెట్లకు తలకిందులుగా వేలాడదీయాలన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఒక్కసీటు కూడా రానివ్వకుండా పోరాడాలని కార్యకర్తలకు సూచించారు. బీఆర్ఎస్ నేతలు పొద్దున్న లేస్తే చాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. కేసీఆర్ తన కుటుంబీకుల ఉద్యోగాల గురించి మాత్రమే ఆలోచించారని విమర్శించారు రేవంత్. కేసీఆర్ తన కుమార్తె, కుమారుడు, అల్లుడు, బంధువుల పదవుల గురించే ఆలోచించారు. మేం అధికారంలోకి వచ్చిన 2నెల్లలోపే 25 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చాం. త్వరలోనే మెగా డీఎస్సీ వేసి భారీ స్థాయిలో ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణను దోచుకున్న కేసీఆర్ కుటుంబానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని రేవంత్ అన్నారు. ఎంపీలను గెలిపించటంతోనే నా బాధ్యత తీరిపోదు. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించి న్యాయం చేస్తాం. కార్యకర్తలను సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలుగా గెలిపించినప్పుడే నా బాధ్యత నెరవేరుతుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఎంపీ ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా

సంజయ్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎంపీ ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని మళ్లీ ఎన్నడూ హిందూత్వం గురించి మాట్లాడబోనంటూ బండి సంజయ్ పేర్కొన్నారు. మరి కరీంనగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోతే పొన్నం ప్రభాకర్ తన మంత్రి పదవికి రాజీనామా చేసి రాజకీయ సన్యాసం చేస్తారా అంటూ సవాల్ విసిరారు. హుస్నాబాద్ ప్రజాహిత యాత్రలో మాట్లాడిన బండి సంజయ్ తనను ఆడిపోసుకోవడమే కేటీఆర్, పొన్నం ప్రభాకర్ పనిగా పెట్టుకున్నారంటూ తీవ్రస్థాయి దుయ్యబట్టారు. తాను హామీలు అమలుపై ప్రశ్నిస్తే దాడులు చేయడమేంటని ప్రశ్నించారు. ఏం తప్పు చేశానని తనను అరెస్ట్ చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు.పొన్నం ప్రభాకర్ తల్లిపై తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని బండి సంజయ్ చెప్పుకొచ్చారు. మంత్రి పొన్నం తన తల్లిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యం అని పొన్నం ప్రభాకర్ అన్న మాట నిజం కాదా అని నిలదీశారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి మోదీ సర్కార్ రూ. 697 కోట్లు వెచ్చించిందని బండి సంజయ్ వివరించారు. ప్రజలపక్షాన పోరాడితే తనపై వందకుపైగా కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు. పొన్నం ప్రభాకర్ ఏరోజైనా ప్రజల కోసం కొట్లాడారా అని నిలదీశారు. ఆరు గ్యారంటీలతో పాటు మేనిఫెస్టోలో ఇచ్చిన 423 హామీలను అమలు చేయాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా హామీలను అమలు చేయడమంటే ప్రజలను మోసం చేయడమేనని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. కేసీఆర్ పదేళ్లలో 5 లక్షల కోట్ల అప్పు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలల్లోనే 10 వేల కోట్ల అప్పు చేసిందని బండి సంజయ్ దుయ్యబట్టారు.

# బీఆర్ఎస్ చలో మేడిగడ్డ

భవన్ నుంచి బస్సుల్లో కాళేశ్వరం వెళ్లి దశలవారీగా అన్ని చోట్లకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా కాళేశ్వరం ప్రాజెక్ట్ సమగ్ర స్వరూపాన్ని తెలంగాణ ప్రజలతో పాటు ఆరోపణలు చేస్తున్న అధికార కాంగ్రెస్ నేతలకు చూపిస్తామని స్పష్టం చేశారు. దశల వారీగా ప్రాజెక్టును సందర్శించి ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తామన్నారు.

### కాంగ్రెస్ కుట్రలను ఎండగడతాం

అధికార కాంగ్రెస్ మేడిగడ్డపై చేస్తున్న కుట్రను ఎండగడతామని కేటీఆర్ అన్నారు. 'కాంగ్రెస్ హయాంలో కడెం ప్రాజెక్టు, గుండ్ల వాగు, మూసీ ప్రాజెక్ట్, సింగూర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ వంటి అనేక ప్రాజెక్టుల్లో సమస్యలు వచ్చాయి. పాడైన బ్యారేజీలు మరమ్మతుకు ఇంజినీరింగ్ పరిష్కారాలు ఉన్నాయి. ఓ కాపర్ డ్యాం నిర్మాణం చేసి ఆ 3 పిల్లర్లకు వెంటనే మరమ్మతులు నిర్వహించవచ్చు. మరమ్మతులు ఒకవైపు నిర్వహిస్తూనే అందుకు బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని శాసనసభలోనే మేం చెప్పాం. రాజకీయ వైరుధ్యాలు ఎన్ని ఉన్నా రైతు ప్రయోజనాలే అందరికీ ముఖ్యంగా ఉండాలి. కాపర్ డ్యాం నిర్మాణం చేసి వెంటనే మేడిగడ్డకు మరమ్మతులు నిర్వహించండి.' అని ప్రభుత్వాన్ని కోరారు. రానున్న వర్షాకాలంలో వచ్చే వరదతో 3 బ్యారేజీలను కొట్టుకుపోయే విధంగా కాంగ్రెస్ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా నేతలు డ్రామాలు ఆపి పరిష్కారంపై దృష్టి సారించాలని హితవు పలికారు.

### మేడిగడ్డ మాత్రమే కాదు

కాళేశ్వరం అంటే ఒక మేడిగడ్డ మాత్రమే కాదని.. 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌజ్ లు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలో మీటర్ల మేర కాలువలు, 98 కిలో మీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు నీళ్ల ఎత్తిపోత, 240 టీఎంసీల వినియోగం ఇలా అన్నింటి సమహారమే కాళేశ్వరం అని కేటీఆర్ వివరించారు. కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ మాత్రమే అన్నట్లు ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అందుకే కాళేశ్వరంలో పొంగిపొర్లుతున్న నీళ్లను ప్రజలకు చూపిస్తాం. దుష్ప్రచారం చేస్తున్న మేడిగడ్డకు కూడా మా పార్టీ ప్రతినిధి బృందం వెళ్తుంది. 40 లక్షల ఎకరాలకు నీరు అందించే కామదేనువు కాళేశ్వరం ప్రాజెక్టు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో కేసులు వేసి ప్రాజెక్టు కట్టకుండా అడ్డంకులు సృష్టించింది. ఈ ప్రాజెక్టు పూర్తైతే కేసీఆర్ కి పేరు వస్తుందని దుర్మార్గంగా వ్యవహరించింది. కాంగ్రెస్ కుట్రలకు దాటుకుని 400 పైగా అనుమతులు సాధించాం.' అని పేర్కొన్నారు. ఆకలికేకల తెలంగాణ అన్నం గిన్నెగా మారిందని దేశానికి అన్నపూర్ణగా రూపొందుకుందని అన్నారు. 'రైతులు 3 కోట్ల టన్నుల ధాన్యం పండించారు. ఎకరం రూ.3 లక్షలు ఉన్నది ఈ రోజు రూ.30 లక్షలైంది. ఇవన్నీ కాళేశ్వరం ద్వారా అందిన ప్రతి ఫలాలు కాదా.? అని ప్రశ్నించారు.

# చంద్రబాబుకు కొన్ని సూటి ప్రశ్నలు

సాగిస్తోన్న అరచాక పాలనను అడ్డుకోవాలనే ఉద్దేశంతో తెలుగుదేశం- జనసేన కూటమి కట్టినప్పటికీ.. ఇందులో కాపు సామాజిక వర్గానికి చెందిన పవన్ కల్యాణ్ పాత్ర ఏమిటనేది ఇంకా నిర్ధారణ కావట్లేదని, దీనిపై స్పష్టత రావాల్సిన అవసరం ఉందని హరిరామ జోగయ్య అన్నారు. ఈ మధ్య కాలంలో ఏర్పడిన రాజకీయ పరిణామాలను పరిగణనలోకి తీసుకుంటే బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం అనే అంశం పక్కదారి పట్టినట్టుగా కనిపిస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాధికారంలో పవన్ కల్యాణ్ స్థానం ఏమిటనేది తేలాల్సి ఉందని స్పష్టం చేశారు.బడుగు బలహీన వర్గాలు ఆశిస్తోన్న ప్రకారం వారి సంతృప్తి మేరకు అధికారాన్ని పంచుకోవడంలో పవన్ కల్యాణ్ పాత్ర ఏమిటో చంద్రబాబు పాత్ర ఏమిటో తెలియకుండా ముందుకు వెళ్లడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. అధికారంలో సగభాగం జనసేనకు దక్కాలంటూ హరిరామ జోగయ్య డిమాండ్ చేశారు. గౌరవమైన హెూదాను పవన్ కల్యాణ్ దక్కించుకోవాలని అన్నారు. ఆ హెూదాతో కెరీడిన పదవి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, సమాజంలో వారి గౌరవానికి తగ్గ నిర్ణయాలను తీసుకోగలిగిన సర్వాధికారాలు పవన్ కల్యాణ్‌కు చెందాలని చెప్పారు చేగొండి. ఈ ప్రశ్నలన్నింటికీ సంతృప్తికరమైన సమాధానం తెలుగుదేశం అధినేత ద్వారా తాడేపల్లిగూడెం సభకు హాజరయ్యే ప్రజల్లో కలగాలని పేర్కొన్నారు. దీనికి సరైన సమాధానం కోసం బడుగు, బలహీనవర్గాల క్షేమం కోరే ప్రతినిధులలో ఒకడిగా తాను సమాదానం కోసం ఎదురు చూస్తోన్నానని హరిరామ అన్నారు. లేకపోతే బడుగు బలహీన వర్గాలు కోరుకునే రాజ్యాధికారం కోసం ఈ నెల 29వ తేదీన తాను కార్యాచరణను ప్రకటిస్తానని స్పష్టం చేశారు.

# భానుడి భగభగలు.. వరుణుడి గిలిగింతలు

కొడుతున్నాయి. 38 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండటం నగరవాసులను భయపెడుతోంది. అయితే వేసవి కాలం పూర్తిగా ప్రారంభం కాకముందే ఇంతగా ఉష్ణోగ్రతలు పెరుగుతుండటం చూస్తుంటే ఇక రాను రాను పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు హైదరాబాద్ నగరంలోనూ అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని మెట్రోలాజికల్ డిపార్ట్ మెంట్ వెల్లడించింది. ఈసారి రాష్ట్రంలో ఎండల తీవ్రత గట్టిగా ఉండనుండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఇప్పటి నుంచే హెచ్చరికలు చేస్తోంది. మరోవైపు మార్చి రెండో వారం నుంచి కొంత విచిత్ర వాతావరణ పరిస్థులు ఏర్పడే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఓవైపు ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగే అవకాశం ఉండగా మరోవైపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కూడా కురిసే ఛాన్స్ కూడా ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# మీ ఇంటిబిడ్డగా విజయ్ శ్రీ వస్తుంది ఆశీర్వదించండి

- ఓజిలి మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్
- మీ ఆశీర్వాదమే.. ఆమెకు నాకు కొండంత అండ
- అవకాశం ఇస్తే.. సూళ్లూరుపేట నిఅభివృద్ధి చేస్తుంది
- తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయ్ శ్రీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం
- ఓజిలి మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్






**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న 'మీ బిడ్డ మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం కుమార్తె నెలవల విజయశ్రీ ని ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించి సూళ్లూరుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించాలని అవినీతి పాలనకు అంతమొందించాలని మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్ ప్రజలకు పిలుపునిచ్చారు. సూళ్లూరుపేట నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నెలవల సుబ్రహ్మణ్యం కుమార్తె నెలవల విజయ్ శ్రీ ని తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మొదటి జాబి తాలో శనివారం ప్రకటించడంతో ఓజిలి మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరం నుండి సూళ్లూరుపేట నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా నెలవల సుబ్రహ్మణ్యం నియోజక వర్గ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలపై నేటి వరకు అలు పెరగని పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు నెలవల సుబ్రహ్మణ్యం నియోజకవర్గ ప్రజలకు గుర్తిండిపోయారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు ప్రవేశ పెట్టిన కార్యక్రమాలన్నీ నియోజక వర్గం లో నెరవేర్చి నియోజకవర్గంలో ఉన్న పార్టీ నాయకులను కార్య కర్తలను అందరినీ కలుపుకొని పార్టీ కార్యక్రమాలను సకాలంలో నిర్వహించి నియోజకవర్గ ప్రజల లో నెలవల సుబ్రహ్మణ్యం ఎంతో గుర్తింపు పొందారు.నెలవల సుబ్రహ్మణ్యం నియోజకవర్గంలో చేసిన సేవలను గుర్తించిన నారా చంద్రబాబు నాయుడు సూళ్లూరు పేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా నెలవల సుబ్రహ్మ ణ్యం కుమార్తె నెలవల విజయ్ శ్రీ ను ప్రకటించారు.తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ విజయానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరం కలిసి కట్టుగా పనిచేసి అధిక మెజార్టీతో గెలి పించుకుంటామని తెలిపారు.

# మాజీ మంత్రి సోమిరెడ్డిపై హత్యాయత్నం

- తృటిలో తప్పిన ప్రమాదం
- బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఘటన

**టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై హత్యాయత్నం జరిగింది. మనుబోలు మండలం కట్టుపల్లిలో వైసిపి సానుభూతిపరుడు బల్లి వెంకటయ్య గడ్డపారతో సోమిరెడ్డి వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించాడు. ఈ ఘటన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మంగళవారం చోటుచేసుకుంది.**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** ఏపీలో ఎన్నికల వాతావరణం యుద్ధ భూమిని తలపిస్తోంది. ఈ క్రమంలోనే టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. మంగళవారం ఆయన నెల్లూరు జిల్లా మనుగోలు మండల పరిధిలోని కట్టుపల్లిలో 'బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే సోమిరెడ్డిని అంతమొందించేందుకు అప్పటికే అక్కడ వైసీపీ చెందిన కొందరు కాపు కాశారు. అనంతరం సోమిరెడ్డి సభా వేదికపైకి వస్తుండగానే వైసీపీకి చెందిన నాయకుడు వెంకటయ్య గడ్డపారతో సొమిరెడ్డిని పొడిచేందుకు దూసుకొచ్చాడు. ఈ క్రమంలో అప్రమత్తమైన సోమిరెడ్డి, అతడి అనుచరులు దాడికి పాల్పడిన వెంకటయ్యను అడ్డుకుని పోలీస్ స్టేషన్ తీసుకెళ్లారు. అయితే అక్కడ పోలీసులు అనూహ్యంగా తిరిగి 11 మంది టీడీపీ కార్యకర్తలపైనే కేసులు పెట్టడం చర్చనీయాంశంగా మారింది

# టాలీవుడ్‌లో డ్రగ్స్ కలకలం

## – రాడిసన్‌కు వెళ్లిన మాట వాస్తవమేనన్న క్రిష్




టాలీవుడ్‌లో డ్రగ్స్ కలకలం మరోసారి తెరపైకి వచ్చింది. గచ్చిబౌలి రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసులో పలువురు సినీ ప్రముఖుల పేరు తెరపైకి వస్తున్నాయి. ఇప్పటికే హీరోయిన్ కుషిత కళ్లపు చెల్లెలు లిషి గణెళిష్ పేరు వెలుగులోకి వచ్చింది. తాజాగా టాలీవుడ్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి పేరు కూడా తెరపైకి వచ్చింది. రాడిసన్ డ్రగ్స్ కేసు వ్యవహారంలో 9 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వీరందరికీ కొకైన్ విక్రయించిన అబ్బాస్ అలీపై కూడా గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు నిర్వహించిన దాడుల్లో మంజీరా గ్రూప్ డైరెక్టర్ వివేకానంద అనే వ్యక్తితో పాటు పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివేకానంద నిర్వహించిన పార్టీలో దర్శకుడు క్రిష్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. డ్రగ్స్ పెడ్లర్ అబ్బాస్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో కూడా క్రిష్ పేరు ఉన్నట్లు తేలింది. అయితే దీనిపై క్రిష్ స్పందించారు. 'నేను ఆ హోటల్‌కు వెళ్లిన మాట నిజమే. స్నేహితుల్ని కలవడానికి మాత్రం వెళ్లాను. సాయంత్రం అరగంట ఉండి 6.45 నిమిషాలకు నేను హోటల్ నుంచి బయటకు వచ్చేశాను. ఈ విషయం పోలీసులు కూడా తెలియజేశాను. దీనిపై నన్ను ఒక స్టేట్‌మెంట్ అడిగారు అని క్రిష్ తెలిపారు. అయితే టాలీవుడ్ తారల డ్రగ్స్‌పై పోలీసులు దృష్టి సారించడం కలకలం రేపుతోంది. ఎప్పుడు ఎవరి పేరు బయటకు రానుందో అని ఉత్కంఠగా ఉంది.

# శరవేగంగా గేమ్‌ఛేంజర్ నిర్మాణం

## మార్చి 27న రానున్న అప్‌డేట్

స్టార్స్ బర్త్‌డే వేడుకలు అంటే అభిమానుల కోలాహలం మామూలుగా ఉండదు. అదే రోజు అభిమానులకు తమ చిత్రాల అప్‌డేట్‌లతో ట్రీట్ ఇస్తుంటారు స్టార్ హీరోలు. ప్రచార చిత్రాలు, ఫస్ట్ లుక్, గ్లింప్స్, సింగిల్స్ పేరుతో రకరకాల అప్‌డేట్స్ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతుంటారు. మార్చి నెలలో రామ్‌చరణ్ పుట్టినరోజు వస్తోంది. ఈ సందర్భంగా ఆయన నటిస్తున్న చిత్రాలకు సంబంధించి హంగామా షురూ కానుంది. మార్చి 27న రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా 'గేమ్ ఛేంజర్' నుంచి తాజా అప్‌డేట్ రానుందని తెలుస్తోంది. శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. సినిమాను ఈ ఏడాదిలోనే విడుదల చేయడానికి సన్నాహాలు జరుగు తున్నాయి. దసరా లేదా దీపావళి పండుగల సమయంలో విడుదల చేసే అవకాశం ఉందని నెట్టింట వార్తలు వైరల్ అవుతున్నాయి. అది ఎప్పుడనే విషయంపై చరణ్ పుట్టినరోజున స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే రామ్‌చరణ్ నటిస్తున్న గేమ్ ఛేంజర్' చిత్రానికి సంబంధించి పలు వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'గేమ్ ఛేంజర్' సినిమా గేమ్ ఛేంజింగ్ మూమెంట్ కానుందని, 'ఇందులో రామ్‌చరణ్ మాస్, క్లాస్, రగ్డ్, అఫీషియల్ ఇలా ఒక మనిషి జీవితంలో ఎన్ని రకాలుగా ఉండగలడో అన్ని రకాలుగా ఈ చిత్రంలో కనిపిస్తాడు' అని రచయిత సాయి మాధవ్ బుర్రా ఓ ఇంటర్వ్యూలో చెప్పిన వీడియో క్లిప్ ట్రెండ్ అవుతోంది. మరో నటి కారుణ్య గేమ్ ఛేంజర్ నెక్ట్స్ లెవల్‌లో ఉంటుందని తెలిపారు. ఈ చిత్రాన్ని శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ 'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో ప్రస్తుతం గేమ్ చేంజర్ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఈ పొలిటికల్ డ్రామాకి సంబంధించిన అప్‌డేట్‌ల కోసం రామ్‌చరణ్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27న గేమ్ ఛేంజర్ సినిమాను విడుదల చేసే అవకాశం ఉందని తెలిసింది. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన రానుందట.కాగా కియారా అద్వానీ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుండగా, అంజలి, శ్రీకాంత్, ఎస్‌జె సూర్య, నవీన్ చంద్ర వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇక ఈ సినిమాలో రామ్ చరణ్ తన కెరీర్ లోనే బెస్ట్ లుక్‌లో కనిపించబోతున్నాడు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోని నాటు నాటు? పాటకి ఆస్కార్ వచ్చిన తర్వాత, రామ్ చరణ్ తేజ్ ఇమేజ్ గ్లోబల్ రేంజ్ కి వెళ్ళింది. అందుకే శంకర్ కూడా చరణ్ సినిమాని ఆ రేంజ్‌లోనే ప్లాన్ చేశాడు. మొత్తానికి భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో బరువైన ఎమోషన్స్ తో పాటు గ్రాండ్ విజువల్స్ కూడా ఉండబోతున్నాయి.



# మహాభారతంతో మొదలు కానున్న కల్కి కథ

ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న సోషియో ఫాంటసీ చిత్రం 'కల్కి 2898 ఏడీ' నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. మే 9న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ గ్లింప్స్‌తో పాటు ఇటీవల విడుదల చేసిన 'జస్ట్ ది వార్మ్ అప్' వీడియోకు అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న చిత్ర దర్శకుడు నాగ్‌అశ్విన్ సినిమా టైటిల్‌తో పాటు కథాంశంలోని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ఈ సినిమా కథ మహాభారత కాలంలో మొదలై 2898 కాలంలో ముగుస్తుందని చెప్పారు. గతంలో ప్రారంభమై భవిష్యత్తులో ముగుస్తుంది కాబట్టి ఈ టైటిల్ పెట్టామని తెలిపారు. ఆయన మాట్లాడుతూ '6000



సంవత్సరాల కాల వ్యవధిలో జరిగే కథ ఇది. భూత, భవిష్యత్ కాలాలను ఆవిష్కరిస్తూ ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాం. ప్రతి సన్నివేశంలో భారతీయత ఉట్టిపడుతుంది. హాలీవుడ్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'బ్లేడ్ రన్నర్'తో ఈ సినిమాకు ఎలాంటి పోలికలు ఉండవు.

ఈ సినిమా ఛాయలు ఏమాత్రం కనిపించకుండా జాగ్రత్తలు తీసుకున్నాం' అని చెప్పారు. ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్, కమల్‌హాసన్, దీపికా పడుకోన్ వంటి అగ్ర తారలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# అందం ఆరబోసిన.... రుహానీశర్మ



రుహానీ శర్మ తెలుగునాట ఇప్పుడు ఎక్కువగా చేస్తున్న నటి ఈ ముద్దుగుమ్మనే. సుశాంత్ హీరోగా వచ్చిన చిలసౌ చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ హిమాచల్ సుందరి ఆ తర్వాత హిట , నూటొక్క జిల్లాల అందగాడు, హర్, డర్టీ హరి వంటి చిత్రాలతో పాటు సంక్రాంతికి విడుదలైన సైంథవ్, మార్చిలో విడుదల కానున్న ఆపరేషన్ వాలంటైన్ చిత్రాలలోను నటించింది. గ్లామర్ విషయంలో ఎలాంటి మోహమాటం లేని ఈ అమ్మడు హీరోయిన్ గానే చేస్తా అని మడి కట్టుకోని కూర్చోకుండా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వెళ్తోన్న ఈ చిన్నది ప్రస్తుతం తెలుగులో బిజీ అర్టిస్ట్‌గా మారింది. ఆమె హీరోయిన్‌గా నటించిన శ్రీరంగ నీతులు త్వరలో విడుదల కానుండగా మరో నాలుగైదు చిత్రాలు, వెబ్ సిరీస్‌లు లైన్‌లో పెట్టింది. ఇక తను చేసే పాత్రల్లో అవసరమైతే అంతకుమించి అనేలా అంగాంగ ప్రదర్శనలు, ఇంటిమేట్ సన్నివేశాలలోనూ ఎలాంటి జంకు లేకుండా నటించడం ఈ అమ్మడి ప్రత్యేకత. ఇప్పటికే తన గ్లామర్ షోతో, బోల్డ్ యాక్టింగ్‌తో తనకంటూ సపరేటు అభిమాన వర్గాన్ని సంపాదించుకున్న రుహనీ. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. నిత్యం తను పాల్గొనే ఫొటో షూట్లతో పాటు, విహారయాత్రల ఫొటోలను, షేర్ చేస్తూ కుర్రకారుకు నిద్రను దూరం చేస్తోంది. తాజాగా కాసేపటి క్రితం అంతకుమించి అనేలాంటి ఫొటోలను షేర్ చేయగా ఆ ఫొటోలు సోషల్‌మీడియాకు పట్టిన బూజును దులిపేస్తున్నాయి.


## ప్రియుడితో అక్ష ప్రేమపెళ్లి

'యువత', 'రైడ్' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన అక్ష పార్దసాని పెళ్లి పీటలెక్కింది. తన ప్రియుడితో ఏడడుగులు వేశారు. బాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ కౌశల్‌ని ఆమె ప్రేమ వివాహం చేసుకున్నారు. గతేడాది వీరి నిశ్చితార్థం జరగ్గా.. ఫిబ్రవరి 26న గోవాలో డెస్టినేషన్ వెడ్డింగ్ చేసుకున్నారు. ఈ ఫొటోలను షేర్ చేసిన అక్ష.. 'మా ప్రార్ధనలు ఫలించాయి. మేమిద్దరం ఒక్కటయ్యాం. దేవుడి దయతో పాటు మా ఇరు కుటుంబాల ఆశీర్వాదాలు మాకెప్పుడూ ఉంటాయి' అని ఇన్ స్టాలో క్యాప్షన్ పెట్టారు. దీంతో నెటిజన్లు, సెలబ్రిటీలు నూతన జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు. వీరి వివాహంలో పెళ్లి కొడుకు ఎంట్రీ ఫన్నీగా ఉండడంతో నెటిజన్లు సరదా కామెంట్స్ పెడుతున్నారు. కౌశల్ సినిమాటోగ్రాఫర్ కావడంతో మండపానికి కెమెరా క్రేన్‌పై ఎంట్రీ ఇచ్చాడు. దీంతో ఈ వీడియోలు ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'కెమెరా మ్యాన్ అనిపించుకున్నావ్', 'డిఫరెంట్ థాట్ ఇది' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. చిన్నతనంలోనే మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టిన అక్ష.. ఇప్పటి వరకు 75కు పైగా వాణిజ్య ప్రకటనల్లో నటించారు. సినిమాలపై ఆసక్తితో 2004లో 'ముసాఫిర్' అనే చిత్రంతో బాలనటిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టారు.మలయాళ చిత్రం 'గోల్'తో హీరోయిన్ గా పరిచయమైంది. తెలుగులో 'యువత', 'రైడ్', 'కందిరీగ', 'బెంగాల్ టైగర్', 'డిక్టేటర్', 'రాధా' వంటి చిత్రాల్లో నటించి మెప్పించారు. దక్షిణాదిలో మొత్తం 16 కు పైగా సినిమాల్లో నటించారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో పలు వెబ్ సిరీస్‌లతో బిజీగా ఉన్నారు.



# రెవిన్యూ లీజ్ ల్యాండ్ భూములు

# భారీ భూ కుంభకోణం




## సనత్ నగర్ మాజీ మంత్రి ఇలాఖాలో

- ఎస్టేట్ భూమికే టోక్రా, ఎసరు పెడుతున్న రాజకీయ నాయకులు
- ప్రభుత్వ భూమిలో అనుమతులు లేకుండా టవర్స్ నిర్మాణాలు
- సెటిల్మెంట్ పెట్టుబడి అంతా ఎస్టేట్ భూములలో పెడుతున్నారా.?
- సిసిఎల్ఏ, రెవిన్యూ ఎస్టేట్ ఆఫీసర్ల కనుసైగల్లో అక్రమాలు
- అప్పటి ప్రధాన కార్యదర్శి సోమేష్ పాత్రపైనా అనుమానాలు
- భారీ అక్రమాలపై ఐటీ, సీబీఐ, ఈడీ దృష్టి సారించేనా






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సనత్ నగర్ ఎమ్మెల్యే, 10 ఏళ్ల బీఆర్ఎస్ సర్కారులో మంత్రిగా పనిచేసిన తలసాని శ్రీనివాసు యాదవ్ నియోజకవర్గంలో రెవిన్యూ ఎస్టేట్ భూముల భారీ భూ కుంభకోణం జరిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.రెవెన్యూ శాఖకే ప్రాణం వంటి భూ పరిపాలనా ప్రధాన కమిషనర్ కార్యాలయంలోనే భూ రికార్డులు తారుమారయ్యాయి. రికార్డులను భద్రపర్చాల్సిన అధికారులే మామూళ్లకు ఆశపడి అడ్డదారులు తొక్కుతుంటే ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితి. ప్రభుత్వ భూమిని కాపాడే నాథుడే కరువయ్యారు.సికింద్రాబాద్ ఎస్టేట్ భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలది పెద్ద పాత్రే. ఈ అక్రమ వ్యవహారాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ దాడులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. సికింద్రాబాద్ సెంటర్లోని కోట్ల విలువ చేసే ఎస్టేట్ భూముల అక్రమ వ్యవహారాలపై దృష్టి సారిస్తే నాయకుల అవినీతి సామ్రాజ్యం బయటపడుతుందని గ్రేటర్ వాసులు అంటున్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నియోజకవర్గం లోని అనేక ఎస్టేట్ భూములు స్వాహా అయినట్లు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఎస్టేట్ భూములను పరిరక్షించడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారు. అక్రమంగా భూముల మాయ వ్యవహారం జరిగిందంటూ వార్త చక్కర్లు కొడుతోంది. బీఆర్ఎస్ సర్కారు హయాంలో అధికార బలంతో సికింద్రాబాద్ ఎస్టేట్ భూముల దోపిడీకి కొంతమంది ప్రజాప్రతినిధులు, నాయకుల చేసిన అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నది నియోజకవర్గ ప్రజల ఆవేదన. రాజకీయంలో సెటిల్మెంట్లకు పాల్పడ్డ నల్ల డబ్బంతా ఎస్టేట్ భూముల నిర్మాణాలలో పెట్టుబడిగా పెడుతున్నారని జిహెచ్ఎంసి అనుమతులు లేకుండా ఎస్టేట్ ఆఫీసర్ల కనుసైగల్లో ఈ అక్రమ నిర్మాణాలు జరగడం విడ్డూరం ఎస్టేట్ అధికారులు రాజకీయ నాయకులు ఇద్దరు ఏకమై జైంట్ ఎంఓయు చేసుకొని అక్రమ నిర్మాణాలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.అవినీతి అధికారుల కనుసైగల్లోనే సీసీఎల్ఏ, ఎస్టేట్ కార్యాలయంలో రెండు చోట్ల ఒకేసారి అసలు ఫైల్ చోరీకి గురైందంటూ అక్కడి అధికారులు తయారు చేసిన రిపోర్టుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సికింద్రాబాద్ ఎస్టేట్ కార్యాలయంలో సదరు ఫైల్ కనిపించకపోతే ఇప్పటికీ అధికారుల్లో ఎలాంటి చలనం లేదు. ఎక్కడా ఫిర్యాదు కూడా చేసినట్లు లేరు. పోయిన రికార్డును తిరిగి రాబట్టాలన్న ఆలోచన అంతకంటే లేదు. ఎందుకంటే ఈ ఎస్టేట్ భూముల ఫైల్ లను కనుమరుగు చేసింది అధికారులే కాబట్టి వాటిపై పెద్దగా ఎవరు పట్టించుకోవడంలేదని దాదాపు నగరంలో ఎస్టేట్ భూముల కబ్జా వెనుక దాదాపుగా 11 వేల కోట్ల భూములు ఉన్నాయన్న వాదనను వినిపిస్తున్నాయి. వైయస్సార్ ప్రభుత్వ హయాంలోనే రెవిన్యూ ఎస్టేట్ భూములను ప్రభుత్వం లీజు కాలవ్యవధి పూర్తి అయిన ఎస్టేట్ భూములను స్వాధీనం చేసుకోవాలంటూ ఉత్తర్వులు జారీ చేసింది.

మరోవైపు వాటిని తిరిగి చేజిక్కిచ్చుకోవడంలో అధికారుల కావాలని అలసత్వం ఎందుకో అర్థం కావట్లేదు. ఈ విషయంపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఆఫీసర్లు విచారణ జరిపించాలనే వాదనలు ఎక్కువవుతున్నాయి. సికింద్రాబాద్ మెయిన్ రోడ్డు వద్ద పది వేల రెండు వందల గజాల స్థలానికి నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా రిజిస్ట్రేషన్ తీసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పైసలకు అలవాటు పడ్డ ఉన్నతాధికారులు అందిన కాడికి అందినంత భారీగా దోచుకున్నారు. ఎస్టేట్ భూములను బినామీల ద్వారా కోట్లు పిండుకుంటున్న బడా నేతల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఉక్కుపాదం మోపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### సిటీ లైట్ హోటల్ రెవెన్యూ ఎస్టేట్ లీజు స్థలంలో అక్రమ నిర్మాణం

#### - సిటీ లైట్ హోటల్ స్థలం

రెవెన్యూ ఎస్టేట్ భూమి అయితే లీజు కాలపరిమితి చెందిన తరువాత దానిని ఎస్టేట్ అధికారులు స్వాధీనం చేసుకోకపోవడంతో పాటు హోటల్ ప్రమాదంలో దాదాపు 20 మంది ప్రాణాలు కోల్పోయారు అయినా ఆ స్థలంలో ప్రజాప్రతినిధుల అండదండతో అక్రమ నిర్మాణం జరిగి దర్జాగా వ్యాపారాలు చేసుకుంటున్నారు ఇంత పెద్ద సంఘటన జరిగిన తరువాత ప్రజల ప్రాణాలు పోయిన తర్వాత కూడా ఎలాంటి అనుమతులు లేకుండా సిటీ లైట్ హోటల్ స్థలంలో నిర్మాణాలు జరగడం స్థానికులను విస్మయానికి గురిచేసింది. గత ప్రభుత్వ హయాంలో అవినీతి ఆక్రమాలు భారీగా జరిగాయి కాబట్టే ఎస్టేట్ భూములు చాలావరకు లీజు గడువు తీరిన తర్వాత వాటిని స్వాధీనం చేసుకోవాలని కోర్టు ఆర్డర్ ఉన్న తర్వాత కూడా జిహెచ్ఎంసి అధికారుల రెవిన్యూ ఎస్టేట్ అధికారుల కనుసైగల్లోనే ఎలాంటి అనుమతులు లేకుండా రాజకీయ నాయకుల కనుసైగల్లోనే మామూళ్లు తీసుకొని భారీగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణ జరిపించాలి



హైదరాబాద్ నగర నడిబొడ్డున దాదాపు 11 వేల కోట్ల విలువచేసే ప్రభుత్వ రెవెన్యూ ఎస్టేట్ భూములు ఉన్నాయి. వాటి కాలపరిమితి కూడా తీరిపోయింది వాటిని స్వాధీనం చేసుకోవాలని అప్పటి వైయస్సార్ ప్రభుత్వంలో ఆదేశాలు జారీ చేశారు. అదే కాకుండా కోర్టులో కూడా ప్రభుత్వం వీటిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. అయిన వాటి కబ్జా ఆగడం లేదు బినామీ పేర్లతో నకిలి పత్రాలు సృష్టించి కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను స్వాహా చేస్తున్నారు. వీటిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని పూర్తిస్థాయిలో విచారణ జరిపించి ప్రభుత్వ రెవిన్యూ ఎస్టేట్ భూముల కబ్జాకు పాల్పడ్డ వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను కాపాడి వీటిల్లో పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేస్తే దాదాపు నగరం మధ్యలోనే లక్ష కుటుంబాలు బాగుపడతాయని స్థానికులు విన్నవించుకుంటున్నారు.

## అరవింద్ కేజ్రీవాల్‌కు ఎనిమిదోసారి ఈడీ నోటీసులు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు ఈడీ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎనిమిదోసారి సమన్లు ఇచ్చింది. మార్చి 4న విచారణకు హాజరుకావాలని ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ను ఈడీ కోరింది. ఢిల్లీ మద్య పాలసీ కేసులో గతంలో ఏడుసార్లు నోటీసులు ఇచ్చిన సమయంలో కేజ్రీవాల్ విచారణకు హాజరుకాలేదు. దీంతో మరోసారి ఈడీ.. ఢిల్లీ సీఎంకు నోటీసులు ఇచ్చింది. ఈ నోటుసులపై అరవింద్ కేజ్రీవాల్ ఎలా స్పందిస్తారనేది ఆసక్తిగా మారింది. ఈసారైనా విచారణకు హాజరవుతారా లేదా అనేద ఉత్కంఠ నెలకొంది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మనీలాండరింగ్ వ్యవహారంపై విచారణకు రావాలని అరవింద్ కేజ్రీవాల్ కు ఈడీ నోటీసులు ఇచ్చింది. ఏడోసారి నోటీసులు ఇచ్చిన గడువు సోమవారంతో ముగిసింది. ఈక్రమంలోనే మంగళవార 8వ సారి ఈడీ నోటీసులు ఇచ్చింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు నవంబర్ 2న ఈడీ తొలిసారిగా నోటీసులు ఇచ్చింది. కానీ ఢిల్లీ ముఖ్యమంత్రి విచారణకు హాజరుకాలేదు. అప్పటి నుంచి క్రమతప్పకుండా ఒక నోటీసు గడువు ముగియగానే మరోసారి సమన్లు ఇస్తోంది. ఢిల్లీ మద్యం పాలసీ కేసు న్యాయస్థానంలో నడుస్తోందని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అంటున్నారు. ఈ సమయంలో ఈడీ తనకు నోటీసులు పంపడంపై అభ్యంతర తెలుపుతున్నారు.

ఈడీ సమన్లు ఇవ్వడం చట్టవిరుద్ధమని స్పష్టం చేస్తున్నారు. నోటీసులు ఇచ్చినా ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ విచారణకు రాకపోవడంపై ఈడీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. దీంతో కోర్టు అరవింద్ కేజ్రీవాల్ కు నోటీసులు జారీ చేసింది. ఆయన వీడియో కాన్ఫరెన్స్ ఈ విచారణకు హాజరయ్యారు. కేజ్రీవాల్ విజ్ఞప్తితో విచారణను మార్చి 16కు వాయిదా వేసింది.

## తెలంగాణలో నేటి నుంచి

# ఇంటర్ పరీక్షలు

- భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు అధికారులు
- నిముషం నిబంధన ఖచ్చితంగా అమలు
- సెంటర్ల వద్ద 144 సెక్షన్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** నేటనుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు బోర్డు అధికారులు తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. నిముషం నిబందన ఖచ్చితంగా అమలు చేస్తారు. మార్చి 19 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను ఇంటరోబోర్డు ఇప్పటికే అందుబాటులో ఉంచినసంగతి తెలిసిందే. వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది. ఆయా తేదీల్లో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,521 సెంటర్లను అధికారులు ఏర్పాటుచేశారు. వీటిలో 880 సెంటర్లను ప్రైవేట్ కాలేజీల్లో, 407 సెంటర్లను ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో, మరో 234 సెంటర్లను గురుకులాల్లో ఏర్పాటు చేశారు. ఇక పరీక్షల కోసం 27,900 మంది ఇన్విజిలేటర్లు,విధులు నిర్వర్తించ నున్నట్లు ఇంటర్ బోర్డు తెలిపింది. అన్ని జిల్లాల్లోనూ అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, సిబ్బందిని పరీక్షల విధుల్లోకి తీసుకొంటున్నట్టు వివరించారు. కలెక్టర్లు, పోలీసు అధికారులు పరీక్షాకేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు. చీఫ్ సూపరింటెండెంట్లు–1,521 మంది; ఫ్లయింగ్ స్కాడ్–75 మంది; సిట్టింగ్ స్కాడ్ – 200 మంది విధులు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 9,80,978 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 4,78,718 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా.. ద్వితీయ సంవత్సరం నుంచి 5,02,260 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. సెకండియర్ పరీక్షలకు హాజరయ్యే వారిలో 58,071 మంది ప్రైవేట్ విద్యార్థులున్నారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు నిమిషం ఆలస్య మైనా అనుమతించబోమని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాయాలని ఇంటర్ బోర్డ్ కార్యదర్శి శృతి ఓజా సూచించారు. పరీక్షల నేపథ్యంలో ఆమె సోమవారం హైదరాబాద్ నాంపల్లిలోని ఇంటర్‌బోర్డు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. అన్నిశాఖలతో సమన్వయం చేసుకుని.. గతానికి భిన్నంగా పరీక్షలు నిర్వహించాలని తాము సంకల్పించినట్టు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, డ్యూయల్‌డెస్క్ బెంచీలు వంటి వసతులు కల్పించామని తెలిపారు. ఇంటర్ వార్షిక పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. సెల్‌ఫోన్లపై కఠిన ఆంక్షలు విధించారు. మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్‌ను ప్రోత్సహించిన యాజమాన్యాలపై సెక్షన్ –25 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటారు. ప్రతీ పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమల్లో ఉంటుంది. తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు అందుబాటులో ఉంచారు. మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎస్సెస్సీ లేదా మొదటి ఏడాది హాల్‌టికెట్ నంబరుతో థియరీ పరీక్షల హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రెండో ఏడాది వారు మొదటి సంవత్సరం లేదా రెండో ఏడాది హాల్‌టికెట్ నంబరుతో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్‌టికెట్లలో ఫొటోలు, సంతకాలు, ఇతర సవరణలు అవసరమైతే కళాశాల ప్రిన్సిపల్ దృష్టికి తీసుకువెళ్లి, సరిచేయించుకునే వెసులుబాటు ఉంటుంది.

## పతంజలి ప్రకటనలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** పతంజలి ఉత్పత్తులకు సంబంధించి తప్పుదోవ పట్టించే ప్రకటనలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు మంగళవారం నాడు ప్రశ్నించింది. పతంజలి ఉత్పత్తులకు సంబంధించిన తప్పుడు ప్రచారం ఇప్పటికే అందరికీ చేరింది. ఇది దురదృష్టకరం, పతంజలి ఉత్పత్తులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ధర్మాసనం కోరింది. ఇంత జరుగుతోన్న కేంద్ర ప్రభుత్వం కళ్లు మూసుకొని కూర్చొని ఉందని తీవ్రస్థాయిలో మండిపడింది. పతంజలి సంస్థ కో ఓనర్ యోగా గురువు రామ్ దేవ్ బాబా అనే సంగతి తెలిసిందే.పతంజలి మందులకు సంబంధించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు గత ఏడాది నవంబర్‌లో జారీచేసింది. రామ్ దేవ్ బాబాకు ఏమయ్యింది. మేం అతనిని గౌరవిస్తాం. యోగా చేసి మంచి పేరు సంపాదించారు. యోగా విషయంలో అందరం ఆయన మాట వింటాం. ఇతర వ్యవస్థలను ఆయన కించపరచొద్దు. పతంజలి ప్రకటన ప్రకారం దేశంలోని వైద్యులు అందరూ హంతకులా..? మరొకటా అని ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తప్పుదోవ పట్టించే ప్రకటనలకు సంబంధించి పరిష్కారం కనుగొనాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

## ఇసుక,మద్యం మాఫియాలో మునిగిన జగన్ ప్రభుత్వం

**విశాఖపట్టణం (ప్రశ్న న్యూస్):** ఇసుక మాఫియా, మద్యం మాఫియాలో రాష్ట్ర ప్రభుత్వం మునిగిపోయిందని వైసీపీ ప్రభుత్వంపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరోపణలు గుప్పించారు. పోలవరం ప్రాజెక్ట్ కోసం కేంద్రం వేల కోట్లు నిధులు ఇవ్వడానికి ముందుకొస్తే.. చేతకాని ప్రభుత్వాలు దాన్ని పూర్తి చేయలేకపోయాయని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పుడే పోలవరం పూర్తవుతుం దని జోస్యం చెప్పారు. తన ఏపీ పర్యటనలో భాగంగా విశాఖలో జరిగిన పార్టీ కార్యకర్తల సభలో వైసీపీ ప్రభుత్వంపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఒక విజన్ గానీ, వ్యవస్థ గానీ, సంకల్పం గానీ లేదని తూర్పారపట్టారు. కేంద్ర నిధులతో పాటు రాష్ట్ర నిధులు ఏమవుతున్నాయో తెలియడం లేదని మండిపడ్డారు. మన తెలుగుబిడ్డ అయిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న ఇవ్వలేదని, అయితే ఆయన ఆర్థిక సంస్కరణలను దృష్టిలో ఉంచుకుని మోదీ ప్రభుత్వం ఆ పురస్కారంతో సత్కరించిందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. విశాఖ–చెన్నై మధ్య ఆర్థిక మండలికి బిలియన్ డాలర్ల పెట్టుబడులు రానున్నాయని.. దాంతో 10 లక్షల ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. రాయలసీమ వెనుకబాటుతనం వల్ల మౌలిక సదుపాయాలు లేవన్నారు. అమరావతి–బెంగళూరు హైవే ఏర్పాటైతే.. ఎన్నో మౌలిక సదుపాయాలు వస్తాయన్నారు. మత్స్యకార రంగానికి ప్రోత్సాహం ఇవ్వడం వల్ల 39 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 51 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగిందని వివరించారు. కొన్ని పార్టీలు కుటుంబ పాలన చేస్తున్నాయని, బీజేపీ దానికి వ్యతిరేకమని చెప్పారు. రాబోయే రోజుల్లో ఏపీలో బీజేపీ సర్కారు ఏర్పడుతుందన్న విశ్వాసం ప్రజల కళ్లలో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అవినీతి ఆరోపణలు వచ్చాయని, కానీ బీజేపీ హయాంలో ఒక్క అవినీతి ఆరోపణ రాలేదని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఇప్పటివరకూ కేంద్రంలో రెండుసార్లు అధికారంలోకి వచ్చామని.. మూడోసారి కూడా 400 సీట్లు వస్తాయని విశ్లేషకులు చెప్తున్నారని అన్నారు. మేనిఫెస్టోలో బీజేపీ ఏం చెప్తుందో, అది చేసి చూపిస్తుందని హామీ ఇచ్చారు. ఆర్టికల్ 370ను (ంసబితిఇ్గ÷ 370) రద్దు చేసి కశ్మీర్‌ను దేశంలో అంతర్భాగం చేశామని, త్రిపుల్ తలాక్‌ను రద్దు చేశామని పేర్కొన్నారు. 2022 నాటికి భారత్ ప్రపంచంలో ఐదో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, 2027 నాటికి మూడో స్థానానికి చేరుతుందని ఆర్థిక సంస్థలు చెప్తున్నాయని తెలిపారు. 40 ఏళ్ల క్రితం అంతరిక్ష రంగంలో విదేశాలపై ఆధారపడేవారన్నారు. గగన్‌యాన్ , మంగళ్‌యాన్ వంటివి కాంగ్రెస్ చేయలేదని అన్నారు. అవినీతి నిర్మూలన జరగాలన్నా, పెట్టుబడులు రావాలన్నా.. బీజేపీ అధికారంలోకి రావాల్సిందేనని ఉద్ఘాటించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588